

# చైతన్యరథం

సమాజమే దేవాలయం... ప్రజలే దేవుళ్ళు

40 వసంతాల తెలుగుదేశం

**Voice of the leader**

ఇవి నాకు చివరి ఎన్నికలు కాదు. వైసిపి సైకోలను భూస్థాపితం చేసే వరకు నేను ఉంటాను. ఈ రాష్ట్రాన్ని బాగు చేసే వరకు నేను ఎక్కడికీ వెళ్లను.



వాతావరణం
31° ↓24°-32°
గాలిలో తేమ 86%
పొడిగానే ఉంటుంది
శని 30° | ఆది 32° | సోమ 31°

FIRST MULTIMEDIA E-PAPER IN ANDHRA PRADESH



# రాష్ట్రాన్ని కాపాడే బాధ్యత నాదే

> నా రాజకీయ జీవితంలో చాలా మందిని చూశాను. కానీ ఇంత నీచమైన సిఎంను ఎక్కడా చూడలేదు. రాష్ట్రానికి శనిలా పట్టిన జగన్‌ను వదలించుకోవాలి. ఇవి నాకు చివరి ఎన్నికలు కాదు. వైసిపి సైకోలను భూస్థాపితం చేసే వరకు నేను ఉంటాను. ఈ రాష్ట్రాన్ని బాగు చేసే వరకు నేను ఉంటాను.

"నాకు ముఖ్యమంత్రి పదవి కొత్త కాదు. రాష్ట్రం నాశనం అవుతుంటే కాపాడుకునే బాధ్యత నాపై ఉంది. అందుకే వచ్చాను," అని తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. "నా రాజకీయ జీవితంలో చాలా మందిని చూశాను. కానీ ఇంత నీచమైన సిఎంను ఎక్కడా చూడలేదు." అని వ్యాఖ్యానించారు. గోదావరి జిల్లాల పర్యటనలో చివరి రోజున నిడదవోలులో జరిగిన రోడ్ షో లో చంద్రబాబు ఈ వ్యాఖ్యలు చేశారు. మిగతా చోట్ల లాగే నిడదవోలు రోడ్ షోకు జనం వేలాదిగా తరలివచ్చారు. ఏపీకి చెందిన అమర రాజా బ్యాటరీస్ కంపెనీ తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు వెళ్లిపోవడాన్ని ఆయన ప్రస్తావించారు. ఇది రాష్ట్రంలో ఉన్న పరిస్థితికి నిదర్శనమన్నారు. 'అమరరాజా రూ.9,500 కోట్ల పెట్టుబడి పొరుగు రాష్ట్రానికి వెళ్లిపోయింది. అమరరాజాకు రాజశేఖర్ రెడ్డి భూమి ఇస్తే ఆయన కొడుకు ఆ కంపెనీని ఇబ్బంది పెడుతున్నాడు. ఎపికి చెందిన వ్యక్తి తెలంగాణలో పెట్టుబడులు పెట్టుకోవాల్సిన పరిస్థితి చూస్తే కడుపు తరుక్కుపోతోంది,' అని అన్నారు. అత్యున్నత శిఖరాలకు వెళ్లిన నారాయణ సంస్థల అధిపతి నారాయణను బెదిరించిన విషయాన్ని కూడా గుర్తుచేశారు. "నిన్న పోలవరం వెళితే అడ్డుకున్నారు. 22 సార్లు పోలవరంలో పర్యటించాను. 82 సార్లు రివ్యూ చేశాను. ప్రతి ఎకరాకు నీరు ఇవ్వాలని దూరదృష్టితో పనిచేశాను. దుర్మార్గపు ముఖ్యమంత్రి పోలవరాన్ని గోదాట్లో ముంచేశాడు. పోలవరంలో జరిగింది చూస్తే కడుపు రగిలిపోతుంది, అని తన ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ప్రశ్నిస్తున్న తనపై దాడి చేస్తున్నారన్నారు "ఇది నాకు చివరి ఎన్నికలు కాదు. వైసిపి సైకోలను భూస్థాపితం చేసే వరకు నేను ఉంటాను", అని చంద్రబాబు శపథం చేశారు. ఈ రాష్ట్రాన్ని బాగు చేసే వరకు తాను ఉంటానని హామీ ఇచ్చారు.

LISTEN | WATCH

**అభిప్రాయం**

చంద్రబాబు గోదావరి జిల్లా పర్యటన వైసీపీ నేతల్లో వణుకు పుట్టిందనుకుంటున్నారా?



| లేదు | అవును | చెప్పలేం |
|---|---|---|
| 85% | 6% | 9% |

రేపటి ప్రశ్న : ప్రభుత్వ వేధింపుల కారణంగా పరిశ్రమలు తరలివెళ్లిపోతున్నాయా?

**చైతన్య దీపిక**




## దివ్యాంగులకు చేయూతనివ్వాలి: ముర్ము

విద్యలో భాషా సంబంధిత అడ్డంకులను తొలగించడానికి, దివ్యాంగ పిల్లలకు విద్యను మరింత అందుబాటులోకి తీసుకురావడానికి సాంకేతికతను గరిష్టంగా ఉపయోగించాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా 2021, 2022 సంవత్సరానికి దివ్యాంగుల సాధికారత కోసం జాతీయ అవార్డులను ఆమె అందజేశారు. సమావేశాన్ని ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగిస్తూ, ఐక్యరాజ్యసమితి అంచనా ప్రకారం, ప్రపంచంలో ఒక బిలియన్ కంటే ఎక్కువ మంది దివ్యాంగులు ఉన్నారని ఆమె తెలిపారు. విద్యలో భాషా సంబంధిత అడ్డంకులను తొలగించడానికి, దివ్యాంగుల పిల్లలకు విద్యను మరింత అందుబాటులోకి తీసుకురావడానికి సాంకేతికతను గరిష్టంగా ఉపయోగించుకోవాలని సూచించారు. వినికిడి లోపం ఉన్న పిల్లల కోసం 1 నుంచి 6 తరగతులకు సంబంధించిన ఎన్‌సిఇఆర్‌టీ పాఠ్య పుస్తకాలను భారతీయ సాంకేతిక భాషలోకి మార్చడం సంతోషంగా ఉందన్నారు. వినికిడి లోపం ఉన్న విద్యార్థులను ప్రధాన స్రవంతిలోకి తీసుకురావాలన్నారు.

**కొత్త సొబగులతో చైతన్యరథం**

తెలుగులో తొలి మల్టీమీడియా ఈ-పత్రికగా చైతన్యరథం ఇప్పటి నుంచి మిమ్మల్ని ఆకట్టుకోబో తోంది. తెలుగుదేశం పార్టీ భావజాలాన్ని ప్రతి ఇంటికి చేర్చడంతో పాటు, వర్తమాన అంశాలను ఆసక్తికరంగా మీ ముందుకు తీసుకురావటానికి చైతన్యరథం అధునాతన సాంకేతిక సొబగులతో రూపుదిద్దుకుంది. కొత్త రూపురేఖలపై మీ సలహాలను, అభిప్రాయాలను info@chaitanyaratham.org కి పంపండి.

LISTEN MORE

దక్షిణకోస్తా పేజీ 5



రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారు

ప్రజావాణి పేజీ 9



వైసీపీ గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి.

ప్రపంచం పేజీ 12



ఖతార్‌లోనూ టీడీపీ జోష్

ప్రత్యేకం పేజీ 14



సీఎంకు లేఖ రాసిన అనగాని

చైతన్యరథం

ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కక్ష సాధింపు చర్యలు చేపట్టడం తప్పితే అభివృద్ధి కనిపించలేదు. ఇళ్లు ఉన్నవారికి ఇళ్లు, పార్టీకి చెందినవారికే పథకాలు ఇస్తున్నారు.

- పి.జి.వి.ఆర్. నాయుడు, ఎమ్మెల్యే, విశాఖ వెస్ట్



https://www.telugudesam.org/

అదే ధ్యేయం

డిమాండ్

## మంచినీటి, రోడ్డు సమస్య పరిష్కరించాలి

హుకుంపేట మండలంలోని రంగశీల పంచాయతీ పరిధి బొడిగాపుట్టులో పంచాయతీ టీడీపీ నాయకులు ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి నిర్వహించారు. మాజీమంత్రి కిడారి శ్రావణ్ కుమార్, సివేరి అబ్రహం పాల్గొన్నారు. బొడిగాపుట్టులో గత టీడీపీ ప్రభుత్వ హయాంలో సీసీ రోడ్డు మంచినీటి సౌకర్యం కల్పించిందన్నారు. నేటి ప్రభుత్వం కనీసం తారురోడ్డు, మంచినీటి సౌకర్యం కల్పించలేదని పేర్కొన్నారు.

తెలుసుకోండి

## అరాచకాలు ఆగాలంటే చంద్రబాబు రావాలి

రాష్ట్రంలో అరాచకాలు ఆగాలంటే చంద్రబాబు రావాలని గజపతినగరం మాజీ శాసనసభ్యులు డాక్టర్ కొండపల్లి అప్పలనాయుడు అన్నారు. గజపతినగరం నియోజకవర్గంలో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమం దత్తిరాజేరు మండలంలోని విజయరాంపురం గ్రామంలో ప్రారంభించారు. క్లస్టర్ ఇంచార్జ్ పెద్దింటి జగన్ ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి సమస్యలు తెలుసుకున్నారు. వైసీపీని సాగనంపాలని కోరారు.

నిరసన

## ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి ప్రారంభం

మన్యం జిల్లా సాలూరు టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యురాలు గుమ్మడి సంధ్యారాణి ఆధ్వర్యంలో శనివారం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి జగన్ పాలన వలన ప్రజలు పడుతున్న కష్టాలు తెలియజేస్తూ ఈరోజు ఇదేం ఖర్మ-మన రాష్ట్రానికి చేపట్టారు. సాలూరు తహసిల్దార్ కార్యాలయం నుండి ప్రధాన రహదారుల మీదుగా కార్యకర్తలతో కలిసి ర్యాలీ నిర్వహించారు.



# వైసీపీ తుగ్లక్ పాలనను అంతం చేద్దాం

- నిత్యావసరాల ధరలను పెంచేసిన జగన్
- పార్లమెంటరీ అధ్యక్షుడు కిమిడి నాగార్జున

రాష్ట్రంలో వైసీపీ తుగ్లక్ పాలనను అంతం చేద్దామని, దీనికి విజయనగరం జిల్లా నుంచి నాంది పలుకుదామని తెలుగుదేశం పార్టీ విజయనగరం పార్లమెంటరీ అధ్యక్షుడు కిమిడి నాగార్జున అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి సంపద సృష్టించడం చేతకాక నిత్యవసర వస్తువులు ధరలను విపరీతంగా పెంచేసి ప్రజల సొమ్మును బలవంతంగా లాక్కుంటున్నారని అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై ప్రజల్లో రోజురోజుకీ వ్యతిరేకత పెరుగుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో వైసీపీ ఎన్ని కుట్రలు, కుతంత్రాలు పన్నినా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో కలిపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. 2024లో చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం ఖాయం అన్నారు. రానున్న ఎన్నికల్లో జిల్లాలో అన్ని అసెంబ్లీ స్థానాలను, పార్లమెంటు స్థానాన్ని తెలుగుదేశం పార్టీ కైవసం చేసుకుంటుంది అన్నారు. గ్రామంలో అభివృద్ధి జాడలు కనిపించడం లేదన్నారు. శనపతి జయమ్మ అనే మహిళ తన భర్త చనిపోయి సంవత్సరం గడుస్తున్నా ఇప్పటివరకు వితంతు పింఛన్ ఇవ్వలేదని మొరపెట్టుకుంది.

# వైసీపీ అరాచక పాలనతో జనం విసిగిపోయారు

వైసీపీ ప్రభుత్వ అరాచక పాలనపై ప్రజలు విసిగిపోయి ఉన్నారని, వచ్చే ఎన్నికల్లో ప్రజలు గట్టి బుద్ధి చెబుతారని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బత్తుల తాతయ్యబాబు అన్నారు. బుచ్చెంపేటలో నిర్వహించిన 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' అనే కార్యక్రమంలో పాల్గొన్నారు. జగన్ ముఖ్యమంత్రి అయిన తర్వాత రాష్ట్రంలో వ్యవస్థలన్నీ నిర్వీర్యం అయ్యాయని విమర్శించారు. అగ్గి పెట్టె నుంచి ఆర్టీసీ ఛార్జీల వరకు అన్నింటికి ధరలు పెంచారన్నారు. రోడ్ల పరిస్థితి మరీ దారుణంగా ఉందన్నారు. నియోజకవర్గంలో అన్ని రోడ్లు పూర్తిగా శిథిలమై నడవలేని స్థితిలో ఉన్నాయన్నారు.

దారుణం

## మహిళలకు రక్షణేది?

జగన్ పాలనలో మహిళలపై అత్యాచారాలు పెరిగిపోతున్నాయని, శాంతిభద్రతలు పూర్తిగా అదుపుచేయలేని పరిస్థితి నెలకొందని తాతయ్యబాబు అన్నారు. అనంతరం ఇంటింటికీ కరపత్రాలను పంపిణీ చేశారు. టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## కోట్ల రూపాయల భూమి కాజేసేందుకు కుట్ర

విశాఖనగరంలో సిరిపురం జంక్షన్‌లో ఉన్న సీబీసీఎన్ స్థలం ప్రభుత్వానిదేనని తెలుగుదేశం పార్టీ విశాఖ పార్లమెంట్ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు. సాంఘిక సంక్షేమ శాఖకు అప్పట్లో 3600 గజాల స్థలాన్ని 2009లో కేటాయించిన జీవోను జారీ చేసారని గుర్తు చేశారు. ఈ స్థలాన్ని మినహాయించి మిగిలిన ఐదెకరాలను కొట్టేయడానికి ప్రభుత్వ స్థాయిలో కుట్ర జరిగిందని ఆయన ఆరోపించారు. ప్రభుత్వ దన్నుతో వందల కోట్ల రూపాయల విలువైన భూముల కాజేసే కుట్రలో అధికార పార్టీ నేతలు, అధికారులు ఉన్నారని ఆయన విమర్శించారు. క్రిస్టియన్ ట్రస్టుకు చెందిన భూములు కాజేయడానికి కొందరు ట్రస్టు సభ్యులను వాటాదారులుగా సృష్టించి వారి నుంచి కొనుగోలు చేసినట్టు చూపిస్తున్నారని ధ్వజమెత్తారు. యూఎల్‌సీ ద్వారా స్వాధీనం చేసుకున్న స్థలం ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం కావడానికి అధికారులే కారణమని ఆరోపించారు.



LISTEN

ఆర్టీసీ బస్సులు మొరాయించడం పరిపాటైంది. చోడవరం ఆర్టీసీ కాంప్లెక్స్‌కు వచ్చిన విశాఖపట్నం డిపో బస్సు కదలనని మొరాయించింది. ఎంతకీ స్టార్ట్ కాకపోవడంతో బస్సు డ్రైవర్ విద్యార్థులను సాయం చేయమని కోరాడు.

గోదావరి

చైతన్యరథం

https://www.telugudesam.org/

వైసీపీ ప్రభుత్వం దోపిడీ విధానాలే తప్ప ప్రజలకు చేసింది శూన్యం. ఎన్నికలు ఎప్పుడు వస్తాయా.. ఈ ప్రభుత్వాన్ని ఎప్పుడు సాగనంపుదామా అని ప్రజలు ఎదురుచూస్తున్నారు.
– బండారు సత్యానందరావు, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు



అక్రమాలు

విసిగిపోయి

## వైసీపీ పాలనపై ఇదేం ఖర్మ అంటున్న ప్రజలు

వైసీపీ పాలన చూసిన ప్రజలు ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అంటున్నారని మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు తీవ్రంగా విమర్శించారు. పొదలాడలో టీడీపీ గ్రామశాఖ ఆధ్వర్యంలో జరిగిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమంలో గొల్లపల్లి పాల్గొన్నారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంపై ప్రజాభిప్రాయాన్ని సేకరించారు. రచ్చబండ కార్యక్రమంలో సమస్యలు వివరించారు.

పొంతన లేదు

## ఆర్‌బీకేల ద్వారా ధాన్యం కొనుగోలులో నిబంధనలు ఎక్కడ!

రైతులు ఒక్క రూపాయి నష్టపోకూడదనే ఉద్దేశంతో ఆర్‌బీకేల ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నా ఆచరణలో శూన్యం. ప్రభుత్వ కొత్త నిబంధనలతో తీవ్రంగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆర్‌బీకేల ద్వారా కొనుగోలు చేసే ధాన్యంలో ఖాళీ సంచి బదులుగా 580 గ్రాములు ధాన్యాన్ని తరుగుగా నిర్ధారించారు. మిల్లర్ మాత్రం తమకు 800 గ్రాములు ఇస్తేనే తీసుకుంటామని చెప్పడం దారుణం.

ఉత్సాహం

## నిడదవోలులో ఇదేం ఖర్మకు విశేష స్పందన

నిడదవోలులో ఇదేం ఖర్మ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. పెనుగొండ, వడలి తెలుగుదేశం నాయకులు మాజీ మంత్రి పితాని సత్యనారాయణ పిలుపుమేరకు ఇదేం ఖర్మ ఆంధ్ర రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొనేందుకు ఆచంట నియోజకవర్గం నుండి పెనుగొండ, వడలి, సిద్ధాంతం, పలు గ్రామాల నుంచి తెలుగుదేశం కార్యకర్తలు భారీగా వాహనాలతో తరలివచ్చారు. తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

# వైసీపీ నేతల అవినీతి, అక్రమాలను ఉతికి ఆరేసిన చంద్రబాబునాయుడు

–వైసీపీ అడ్డంకులకు దీటైన జవాబు
–కార్యకర్తల్లో ఉప్పొంగిన ఉత్సాహం

పశ్చిమ గోదావరిలో టీడీపీ అధినేత చంద్రబాబు మూడు రోజుల పర్యటన క్యాడర్‌కు టానిక్‌లా పనిచేసింది. సభలకు వైసీపీ నేతలు అడ్డుతగులుతున్నా ముందుకు సాగారు. ఇదేం ఖర్మ కార్యక్రమం నిర్వహించి అవినీతి పాలనను ఎత్తిచూపారు. దెందులూరులో చింతమనేని తెగువ కనిపించింది. బాబు పర్యటనతో పోలవరంలో బలం పెరిగింది. కొవ్వూరు సభకు స్వచ్ఛందగా ప్రజలు తరలి రావడంతో ఐక్యత పెరిగింది. నిడదవోలు సభ సంతృప్తినివ్వగా, తాడేపల్లిగూడెం జోష్ నింపింది. మొత్తంగా జయహో అన్నట్టు సాగింది.



LISTEN

పశ్చిమ పర్యటనలో వైసీపీ నేతల ఆగడాలకు చంద్రబాబు మాటల తూటాలతో అడ్డుకట్ట వేశారు. అడ్డుకున్న పోలీసులకు ఘాటైన సమాధానాలు చెప్పారు. మంత్రి కొట్టు సత్యనారాయణ అవినీతిని ఉతికి ఆరేశారు.

## ఎన్‌ఆర్‌ఐ నేత కొవ్వలి నాయుడు రాకతో, పార్టీ కేడర్‌లో ఉత్సాహం

అమెరికా నుంచి వచ్చిన ఎన్‌ఆర్‌ఐ కొవ్వలి నాయుడును కలిసేందుకు పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో ఆయన నివాసానికి చేరుకున్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తాకిడితో సందడిగా మారింది. చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటనకు జనం తరలి రావడంతో పార్టీకి కొత్త ఊపు తీసుకొచ్చింది. నర్సాపురం నియోజకవర్గంలో గ్రూప్ రాజకీయాలు నెలకొన్న తరుణంలో టీడీపీలో చేరిన కొవ్వలి నాయుడు పార్టీకి కొత్త ఊపు తీసుకొచ్చారు. నాయుడు రాకతో పార్టీ నేతలు మంచి ఉత్సాహంతో ఉండడం విశేషం.

కొత్త ఉత్సాహం

### పార్టీకి పూర్వ వైభవం తీసుకొస్తా

అమెరికా నుంచి వచ్చిన నాయుడును పార్టీ నేతలు కలిసి పార్టీ పరమైన అంశాలు చర్చించారు. పార్టీ పరంగా చేపట్టనున్న కార్యక్రమాలపై నాయుడు సమీక్షించారు. నియోజక వర్గంలో పార్టీని మరింత బలపరిచి పూర్వ వైభవం తీసుకువస్తానని తెలిపారు.

ఆవేదన

## ధాన్యం కొనుగోలులో అంతా అస్తవ్యస్తం రైతుల ఆందోళన

ధాన్యం కొనుగోలులో ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని జగ్గంపేట మాజీ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ డిమాండ్ చేశారు. స్థానిక రెవెన్యూ కార్యాలయం ముందు మండలంలోని రైతులు ధర్నా చేశారు. ఆందోళనకు నెహ్రూ సంఘీభావాన్ని తెలిపి మాట్లాడారు. ధాన్యం కొనుగోలులో కొత్త విధానం అస్తవ్యస్తంగా ఉందన్నారు. ఆర్‌బీకే వ్యవస్థ లోప భూయిష్టమన్నారు. ధాన్యం తేమ శాతం ఆర్‌బీకే వద్ద ఒకలా, మిల్లర్ల దగ్గర మరొకలా మారడం ఏమిటో అర్థం కావడం లేదన్నారు. ధాన్యం కొనుగోలు చేస్తున్నామని ప్రభుత్వం గొప్పలు చెబుతుందన్నారు.



LISTEN

ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం శనివారం బొక్కవారి పాలెంలో ప్రారంభమైంది. తోట సీతారామ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/

సీఎం జగన్ రాక్షస పాలన సాగిస్తున్నారు. ఈ నాలుగేళ్లలో పేద, బడుగు, బలహీన వర్గాల బతుకులు తలకిందులై పోయాయి. వచ్చే ఎన్నికల్లో ప్రజలే తగిన బుద్ధి చెబుతారు.

- బొండా ఉమా, మాజీ ఎమ్మెల్యే



## సంక్షిప్తం

ఉద్యమం

### 1,082వ రోజూ కొనసాగిన అమరావతి నిరసన

రాజధాని అమరావతిని నిర్మిస్తామని చెబితే, ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా భూములు ఇచ్చామని, మూడు ముక్కలాటతో అమరావతిని నాశనం చేశారన్నారు. బిల్డ్ అమరావతి, సేవ్ ఆంధ్రప్రదేశ్ అంటూ రైతులు చేస్తున్న ఆందోళనలు శనివారం 1082వ రోజుకు చేరాయి. రైతు ధర్నా శిబిరాల నుంచి వారు మాట్లాడుతూ పాలకులు అమరావతిని నాశనం చేయటమే పనిగా పెట్టుకున్నారని ఆరోపించారు.

ఆగ్రహం

### పెడనలో ఇంటింటికీ 'ఇదేం ఖర్మ రాష్ట్రానికి'

పెడన మండలం నందమూరులో శనివారం 'ఇదేం ఖర్మ రాష్ట్రానికి' కార్యక్రమం జరిగింది. టీడీపీ పెడన ఇన్‌చార్జి కాగిత కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు. నాయకులకు అడుగడుగునా ఘన స్వాగతం లభించింది. ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ వ్యతిరేక విధానాలను నాయకులు వివరించారు. ఈ సందర్భంగా కాగిత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ దుర్మార్గ పాలనకు చరమగీతం పాడే రోజు త్వరలోనే ఉందన్నారు.

కృతజ్ఞతలు

### చంద్రబాబుకు గీత కార్మికుల కృతజ్ఞతలు

20 శాతం ప్రభుత్వ వైన్ షాపులను గీత కార్మిక సొసైటీలకు కేటాయిస్తామని చంద్రబాబు ఇచ్చిన హామీపై తెలుగునాడు గీత కార్మిక సంఘం హర్షం వ్యక్తం చేసింది. మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో ఇటీవల చంద్రబాబును కలిసి ధన్యవాదాలు తెలిపామని పేర్కొంది. ఎంఎస్ఎస్ భవన్‌లో శనివారం రాష్ట్ర తెలుగునాడు గీత కార్మిక సంఘం అధ్యక్షుడు రేఖ సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ 2 లక్షల గీత కార్మిక కుటుంబాలకు ఉపాధి చేకూరనుందన్నారు.

# జవహర్ ఆటోనగర్‌పై నీలినీడలు, గెజిట్‌పై ఆందోళనలు

ఢీ అంటే ఢీ..

విజయవాడ జవహర్ ఆటోనగర్‌పై ప్రభుత్వం కక్షకట్టింది. 2 వేలకుపైగా సర్వీసు యూనిట్లు, 250 పైబడి ఎంఎస్ఎంఈ యూనిట్లతో 50వేల మందికి ప్రత్యక్షంగా, 10వేల మందికి పరోక్షంగా ఉపాధిని ఇచ్చే ఈ ఆటోనగర్ తరలింపునకు గెజిట్ నోటిఫికేషన్ వెలువరించేందుకు ప్రభుత్వం సమాయత్తమవుతోందని ప్రచారం జరుగుతోంది. ఏపీఐఐసీ వర్గాలు మాత్రం దీనిపై పెదవి విప్పటం లేదు. తమ దృష్టికి ఏమీ రాలేదని చెబుతున్నాయి. వివాదం హైకోర్టు పరిధిలో ఉండగా, ప్రభుత్వం ఏ విధంగా ముందుకు వెళ్తుందని వాదిస్తున్నాయి. ప్రభుత్వం మరింత దూకుడు పెంచటంతో విధిలేని పరిస్థితిలో ఆటోనగర్ పెద్దలు జీవోలపై హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులిచ్చింది. ప్రభుత్వాన్ని కౌంటర్ వేయమని కూడా ఆదేశించింది. ఇప్పటి వరకు ప్రభుత్వం కౌంటర్ వేయలేదు. ప్రభుత్వం కౌంటర్ వేస్తే త్వరగా దీనిపై తీర్పు వచ్చే అవకాశం ఉంది. దీంతో వాదనలు జరిగి హైకోర్టు నుంచి విస్పష్ట తీర్పు రావటానికి అవకాశమేర్పడేది. ఈ తరుణంలో రహస్యంగా గెజిట్ నోటిఫికేషన్‌కు రంగం సిద్ధం చేస్తోందని వస్తున్న వార్తలపై ఆందోళనకర పరిస్థితులు ఏర్పడ్డాయి.

డిమాండ్

### ప్రత్యామ్నాయం చూపండి

ఆటోనగర్ తరలింపులో రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నది ఆటో నగర్ సంఘాల భావన. ప్రత్యామ్నాయంగా జాతీయ రహదారుల వద్ద భూములు సేకరించి అభివృద్ధి చేసి ప్లాట్లు కేటాయించాలని కోరుతున్నారు.



LISTEN

వినుకొండ మండలం దొండపాడులో జరిగిన 'ఇదేం ఖర్మ రాష్ట్రానికి'లో స్థానికులకు ప్రభుత్వ వ్యతిరేక విధానాల కరపత్రాలు ఇస్తున్న టీడీపీ పల్నాడు అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు



LISTEN

ముప్పాళ్ల మండలం ఇరుకుపాలెం గ్రామంలో జరిగిన 'ఇదేం ఖర్మ రాష్ట్రానికి' కార్యక్రమంలో పాదయాత్రగా వెళ్తున్న యువనేత డాక్టర్ కోడెల శివరామ్

ఏర్పాట్లు

### 8న తెనాలి, పొన్నూరులో చంద్రబాబు పర్యటన

'ఇదేం ఖర్మ ఈ రాష్ట్రానికి' కార్యక్రమంలో భాగంగా ఈ నెల 8వ తేదీన టీడీపీ అధినేత చంద్రబాబు తెనాలికి రానున్న సందర్భంగా భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు తెనాలి శ్రావణ్‌కుమార్, మాజీమంత్రి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ దాసరి రాజా మాస్టారుతో కలిసి రూట్‌మ్యాప్ కోసం తెనాలి మార్కెట్ ఏరియాలో పర్యటించారు. అనంతరం నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో కార్యకర్తలు, నాయకులతో మాట్లాడుతూ చంద్రబాబు ఎక్కడకు వెళ్లినా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని చెప్పారు. దీంతో వైసీపీ గుండెల్లో రైళ్లు పరిగెత్తుతున్నాయన్నారు. వైసీపీ పాలనలో దగా పడ్డ ప్రజలంతా ఈ కార్యక్రమానికి హాజరు కావాలని కోరారు. పార్టీ నాయకులు అన్నాబత్తుని జయలక్ష్మి, తాడిబోయిన హరిప్రసాద్, మహ్మద్ ఖుద్దూస్ తదితరులు పాల్గొన్నారు. అలాగే, పొన్నూరు పట్టణంలో ఏర్పాట్లను తెనాలి శ్రావణ్‌కుమార్ పర్యవేక్షించారు. ఈ నెల 8వ తేదీన తెనాలిలో ప్రారంభమయ్యే చంద్రబాబు పొన్నూరు సెంటర్‌కు చేరుకుని బహిరంగ సభలో పాల్గొననున్నట్లు సమాచారం. రాత్రికి పొన్నూరులోనే బస చేయనున్న నేపథ్యంలో ఏర్పాట్లను కూడా నేతల బృందం పరిశీలించింది. పరందయ్య కన్వెన్షన్ సెంటర్‌ను పరిశీలించారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/



టీడీపీపైనే రాష్ట్ర భవిష్యత్తు ఆధారపడి ఉంది. ప్రజల సంక్షేమం ముడిపడి ఉంది. వచ్చే ఎన్నికల్లో టీడీపీని గెలిపించి, చంద్రబాబును ముఖ్యమంత్రి చేయాలి
- ఏలూరి సాంబశివరావు, ఎమ్మెల్యే, పర్చూరు

బాగుపడేదెన్నడు

ఆలకించండి

## ప్రభుత్వ విధానాలతో ప్రజలకు ఇబ్బంది

వైసిపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అనుసరిస్తోందని టీడీపీ రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రెటరీ, బెడ్సీ మాజీ ఛైర్మన్ పొన్నెబోయిన చెంచల బాబు యాదవ్ అన్నారు. 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. రాష్ట్ర ప్రభుత్వ విధానాలతో ప్రజలు ఇదేం ఖర్మ, ఇదేమి ప్రభుత్వం అని భావిస్తున్నారని తెలిపారు. పథకాలు రద్దు చేస్తామని సర్కారు బెదిరిస్తోందన్నారు.

ఆరోపణ

## దోచుకుని దాచుకోవడమే వైసీపీ లక్ష్యం

వైసీపీ నేతలు ప్రజల సొమ్మును దోచుకుని తింటున్నారని కందుకూరు టీడీపీ ఇంచార్జి ఇంటూరి నాగేశ్వరరావు ఆరోపించారు. జగన్ 420 టీంను చూసి పారిశ్రామిక వేత్తలు భయపడిపోతున్నారని, తమకు వాటాలిస్తేనే పరిశ్రమలకు అనుమతులిస్తామని బెదిరిస్తున్నారన్నారు. గతంలో టీడీపీ పాలనలో బాబుపై నమ్మకంతో పెట్టుబడులు వచ్చాయన్నారు.

ఇదేం పాలన

## జగన్ పాలనలో రాష్టానికి ఖర్మ పట్టింది

జగన్ పాలనలో రాష్టానికి ఖర్మ పట్టిందని టీడీపీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు పేర్కొన్నారు. కొనదిన్నె గిరిజన కాలనీలో మాలేపాటి ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్టానికి కార్యక్రమం ప్రారంభమైంది. ముందుగా కాలనీలో ర్యాలీ నిర్వహించి అనంతరం ఇంటింటికి తిరిగి వ్యక్తిగతంగా సామాజికపరంగా ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.



LISTEN

తిరుపతి నియోజకవర్గం మున్నూరులో జరిగిన 'ఇదేం ఖర్మ' కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ ఇన్‌చార్జ్ సుగుణమ్మ

# ఒక్క అవకాశం అంటూ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారు

ఇదే మన ఖర్మ

రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అరాచక పాలన అంతం కావాలంటే ప్రజల్లో చైతన్యం, తిరుగుబాటు రావాలని మార్కాపురం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని 34వ వార్డులో "ఇదేం ఖర్మ మన రాష్టానికి" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కందుల నారాయణరెడ్డి పాల్గొని పలు వీధుల్లో ఇంటింటికి వెళ్లి వారు పడుతున్న ఇబ్బందులను, ప్రజా వైఫల్యాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా నాయకుడు తమ ఇంటిముందుకు వచ్చాడంటూ స్థానికులు హారతులతో పూల వర్షం కురిపించారు. రాష్ట్ర ప్రజల కోసం చేస్తున్న ఈ పోరాటానికి ప్రజలంతా మద్దతు తెలపాలని నారాయణరెడ్డి కోరారు. ఇందుకోసం టీడీపీ అధిష్టానం ప్రవేశపెట్టిన 92612 92612 నంబరుకు మిస్డ్ కాల్ ఇచ్చి భాగస్వాములు కావాలన్నారు. ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన ఈ ముఖ్యమంత్రి అభివృద్ధి పథంలో నడుపుతాడని అందరూ అనుకుంటే, ఇందుకు భిన్నంగా ఈ ముదున్నరేళ్లలో 5లక్షల కోట్ల అప్పుల ఊబిలోకి ఈ రాష్ట్రాన్ని నెట్టాడన్నారు. ఈ అధికార పార్టీ నాయకులు చేస్తున్న పనులకు ఏ ఒక్క కుటుంబంలోనైనా సంతోషం ఉందా అని నారాయణరెడ్డి ప్రశ్నించారు.

విజ్ఞప్తి

### రాష్ట్ర పరిణామాలు తెలుసుకోవాలి

రాష్ట్రంలో జరుగుతున్నది గమనించి వచ్చే ఎన్నికల్లో తగు నిర్ణయం తీసుకోవాలని ప్రజలను నారాయణరెడ్డి కోరారు. కార్యక్రమంలో పట్టణ టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున పాల్గొన్నారు.



LISTEN

మార్కాపురం పట్టణంలోని 34వ వార్డులో నిర్వహించిన 'ఇదేం ఖర్మ మన రాష్టానికి' కార్యక్రమంలో ప్రజలకు అభివాదం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, తదితరులు

## రూ.10 ఇచ్చి వంద రూపాయలు దోచుకున్నాడు

సీఎం జగన్మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాల పేరుతో పది రూపాయలు ఇచ్చి రూ. వంద దోచుకుంటున్నాడని టీడీపీ కోవూరు నియోజకవర్గ ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి ధ్వజమెత్తారు. టీడీపీ తలపెట్టిన ఇదేం ఖర్మ మన రాష్టానికి కార్యక్రమాన్ని దినేష్‌రెడ్డి రామతీర్థం గ్రామంలో లాంఛనంగా ప్రారంభించారు. ఇంటింటికి తిరుగుతూ ప్రజలను సమస్యలపై కొన్ని ప్రశ్నలను అడిగి వారి అభిప్రాయాన్ని తెలుసుకున్నారు. ఒక్కఛాన్స్ పేరుతో అధికారంలోకి వచ్చిన జగన్‌రెడ్డి అమాయక ప్రజలను మోసం చేస్తున్నారని దినేష్‌రెడ్డి విమర్శించారు.

# రాయలసీమ

చైతన్యరథం
https://www.telugudesam.org/

కొందరు పోలీసులు వైసీపీ నాయకులకు కొమ్ము కాస్తున్నారు. రాత్రుళ్లు అరెస్టు చేసి భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. ఇలాంటి ప్రభుత్వాన్ని నేనెప్పుడూ చూడలేదు.

– జీవీ జయనాగేశ్వరరెడ్డి, మాజీ ఎమ్మెల్యే



సంక్షిప్తంగా..

అసహనంతో..

## బిసిలపై కపట ప్రేమ చూపిస్తున్న వైసిపి: పార్థసారథి

బిసిలపై వైసీపీ ప్రభుత్వం కపట ప్రేమ చూపిస్తుందని మాజీ ఎమ్మెల్యే బికె పార్థసారథి వ్యాఖ్యానించారు. బిసిలను వంచించిన పార్టీ వైసీపీ అని, 1983లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన అనంతరమే బిసిలకు రిజర్వేషన్లు తీసుకువచ్చి, పెద్దపీట వేసిందన్నారు. ఎంతో మంది బీసీ నేతలకు రాజకీయ పదవులు కల్పించడం జరిగిందన్నారు. జగన్ పాలనలో బీసీలు అడుగడుగునా ద్రోహానికి గురవుతున్నారని అన్నారు.

నిరుత్సాహంతో

## వైసీపీ నుంచి టీడీపీలో చేరిన కార్యకర్తలు

ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ ఆధ్వర్యంలో అనంతపురం జిల్లా బెళుగుప్ప మండలంలోని దుద్దేకుంటకు చెందిన వైసీపీ కార్యకర్తలు శుక్రవారం టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఆవులెన్న గ్రామంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించగా, స్థానికులు పార్టీలో చేరారు. చంద్రబాబును సీఎం చేయడమే అందరి లక్ష్యమని ప్రతినబూనారు. టీడీపీ విజయానికి తాము కృషి చేస్తామని, అంతా కలిసి పనిచేస్తామని చెప్పారు.

తెలివితో..

## మున్సిపల్ అధికారులమని చెప్పి దోపిడీ

ఆదోని ఎస్‌కేడీ కాలనీలోని రెండో రోడ్డులో నివాసముంటున్న సరోజమ్మ ఇంట్లో చోరీ జరిగింది. సరోజమ్మ ఇంట్లో ఉండగా, మున్సిపల్ అధికారులమని, ఇంటి కొలతలు వేస్తామని, అందుకు సహకరించాలని ఇద్దరు చొరబడ్డారు. ఆమె బయట వరండాలో కూర్చుని ఉండగా, ఇంట్లోకి వెళ్లిన ఇద్దరు కొలతలు వేస్తూనే మూడు తులాల బంగారు ఆభరణాలతో పాటు రూ.80 వేల నగదు దొంగలించారని సరోజమ్మ ఫిర్యాదు చేశారు.



LISTEN

పెన్నానదిలో ఇసుక అక్రమ తవ్వకాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ శనివారం కడప జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న టీడీపీ నేతలు పుట్టా సుధాకర్ యాదవ్, పుట్టా నరసింహారెడ్డి

ఆరా

## ఇంటింటి ప్రచారం చేపట్టిన వైకుంఠం ప్రభాకర్ చౌదరి

రాష్ట్రవ్యాప్తంగా తెలుగుదేశం ఆధ్వర్యంలో నిర్వహిస్తోన్న ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి? కార్యక్రమంలో భాగంగా అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో 6వ డివిజన్ నందు తెలుగుదేశం పార్టీ అనంతపురం అర్బన్ ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి ప్రతి ఇంటికీ వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకుని నమోదు చేసుకున్నారు. జగన్ పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ముఖ్యంగా నిత్యావసరాల ధరలు భారీగా పెంచి ప్రజల్ని దోచుకుంటున్నారని అన్నారు.

# కడపలో గడపగడపనా కూల్చివేతలు, వందలమందికి తీరని వెతలు

'ఆపరేషన్ కడప' పేరిట తొలగింపు
రోడ్లపైనే నిర్వాసితులు

'ఆపరేషన్ కడప' అంటూ రెవెన్యూ, ఇరిగేషన్, కార్పొరేషన్, మున్సిపల్ అధికారులు కడపలో కూల్చివేత పర్వం మొదలుపెట్టారు. ప్రకాష్‌నగర్ మొదలుకుని రామాంజనేయపురం ప్రాంతాల్లో ఉన్న పేదల ఇళ్లను కూల్చివేశారు. నోటీసులు సైతం ఇవ్వకుండా, ఖాళీ చేస్తామన్నా వినకుండా ఎక్స్‌కవేటర్లతో ఇళ్లను కూలగొట్టారు. అదే పెద్దలున్న ప్రాంతాల్లో మాత్రం ఆక్రమణలు తొలగించలేదు. అలాగే, రహదారి విస్తరణ పేరుతో మాసాపేట సర్కిల్ నుంచి మాచుపల్లె రోడ్డు వరకు 60, 70 ఏళ్ల నుంచి ఉంటున్న పారిశుధ్య కార్మికుల ఇళ్లను కూడా తొలగించారు. 80 అడుగుల విస్తరణ పేరుతో దాదాపు 129 మందికి చెందిన పేదల ఇళ్లను కూలదోశారు. బుగ్గవంక రక్షణ గోడ నిర్మాణం కోసం ఆక్రమణల తొలగింపులో పేదలపై అధికార యంత్రాంగం దూకుడుగా వెళ్లింది. ఆక్రమణల పేరిట సుమారు 400 పేదల ఇళ్లను కూల్చివేశారు. ప్రొద్దుటూరులోని వాజ్‌పేయినగర్ వంక పోరంబోకును ఆనుకుని ఉన్న పేదల ఇళ్లను కూల్చివేశారు. ప్రత్యామ్నాయం చూపకపోవడంతో వారంతా ఆ స్థలాల్లోనే తడికలు కట్టుకుని చలిలో జీవిస్తున్నారు.

నీడ కోల్పోయి..

### ప్రత్యామ్నాయం చూపరా?

వందలమంది పేదలకు ప్రత్యామ్నాయంగా చూపకుండా ఇళ్లను దూరం చేశారు. తమకు వేరే ఆవాసం లేదని, కూలదోసిన ఇళ్లలోనే తడికలు అడ్డుగా పెట్టుకుని జీవిస్తున్నామని పేదలు ఆవేదన వ్యక్తం చేశారు.



LISTEN

టీడీపీ నేతలు మండ్యం ప్రభాకర్, డి.రమేష్ ఆధ్వర్యంలో శనివారం మదనపల్లెలో ఇదేం ఖర్మ కార్యక్రమం జరిగింది.

చైతన్యరథం
https://www.telugudesam.org/

దివ్యాంగుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు మనమంతా చేయూత అందించాలి. విభిన్న ప్రతిభావంతులు ఏ రంగంలో ఉన్నా, వారిని ప్రోత్సహిద్దాం.
– నారా లోకేష్, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి





LISTEN

వజ్రపుకొత్తూరు మండలంలోని మెట్టురు గ్రామంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష రచ్చబండ నిర్వహించారు.

వామ్మో...

## రికార్డు స్థాయిలో శ్రీవారి ఆదాయం

కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి హుండీకి రికార్డు స్థాయిలో ఆదాయం సమకూరింది. గడిచిన ఎనిమిది నెలల హుండీ ఆదాయాన్ని పరిశీలించగా రూ.1,161 .74 కోట్లు వచ్చిందని టీటీడీ అధికారులు తెలిపారు. ఈ ఏడాది హుండీ ఆదాయం రూ.1600 కోట్లు దాటుతుందని అంచనా వేస్తున్నామని పేర్కొన్నారు. ఇప్పటి వరకు 2019-20లో వచ్చిన రూ. 1,313 కోట్ల ఆదాయమే అత్యధికమని టీటీడీ అధికారికంగా తెలిపింది.



గోవిందా...

## ఇక నేరుగా శ్రీవారి దర్శనం టీటీడీ నిర్ణయం

టీటీడీ తాజాగా తీసుకున్న నిర్ణయం భక్తులకు వరంగా మారింది. వీఐపీ బ్రేక్ దర్శనాల సమయం మార్పు సాధారణ భక్తులకు కలిసి వచ్చింది. దీంతో, భక్తులు క్యూ లైన్లలో నిరీక్షణ.. కాంపార్ట్మెంట్లలో వేచి ఉండే అవసరం లేకుండా పోయింది. రెండు రోజుల సమయంలోనే అందునా వారాంతంలోనే ఈ మార్పు కనిపించింది. దీంతో, బోర్డు తాజా నిర్ణయం పట్ల సాధారణ భక్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. రద్దీ అదే విధంగా కొనసాగుతున్నా.. దర్శనం మాత్రం సులభం అయింది. సాధారణ భక్తులకు ప్రాధాన్యత ఇస్తూ టీటీడీ మరిన్ని నిర్ణయాలకు సిద్ధమవుతోంది. ఈ నెల 1వ తేదీ నుంచి బ్రేక్ దర్శనాల సమయం ఉదయం 8 గంటల నుంచి 8.30 గంటలుగా నిర్ణయించారు.

అన్యాయం

# న్యాయమూర్తులను నియమించుకోనివ్వరా?

### చీఫ్ జస్టిస్ ఎదుట ఉపరాష్ట్రపతి అసంతృప్తి ఇలాంటిది ఎక్కడా చూడలేదంటూ వ్యాఖ్య

సుప్రీంకోర్టు, హైకోర్టుల్లో న్యాయమూర్తుల నియామకం విషయంలో కేంద్రానికి స్వేచ్ఛనివ్వకుండా సుప్రీంకోర్టు కొలీజియం నిర్ణయాలు తీసుకోవడంపై రభస కొనసాగుతోంది. జాతీయ న్యాయనియామకాల కమిషన్ ఎన్జేఏసీని కొట్టేస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై ఆగ్రహంగా ఉన్న ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కడ్ శనివారం సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ ముందే తన అసంతృప్తిని బహిరంగంగానే వెళ్లగక్కారు. ఢిల్లీలో శనివారం జరిగిన ఎల్ఎం సింఘ్వీ స్మారక ఉపన్యాసంలో ఉపరాష్ట్రపతి ధన్కడ్ ప్రసంగిస్తూ.. రాజ్యాంగ పీఠికలో "మేము ప్రజలు" అని పేర్కొన్నారని, అలాగే పార్లమెంటు ప్రజల అభీష్టాన్ని ప్రతిబింబిస్తుందని స్పష్టం చేశారు. దీనికి భిన్నంగా సుప్రీంకోర్టు న్యాయనియామకాల కమిషన్ ఏర్పాటు కోసం పార్లమెంట్ చేసిన చట్టాన్ని కొట్టేసిందన్నారు. అయితే జాతీయ జ్యుడీషియల్ అపాయింట్మెంట్స్ కమిషన్ చట్టాన్ని సుప్రీంకోర్టు కొట్టివేసిన తర్వాత పార్లమెంటులో దీనిపై ఎలాంటి చర్చా లేదన్నారు. ప్రజల అభీష్టాన్ని ప్రతిబింబించేలా పార్లమెంటు ఆమోదించిన చట్టాన్ని సుప్రీంకోర్టు "రద్దు" చేసిందని. ప్రపంచంలో ఎక్కడా ఇలా జరగలేదన్నారు. నిబంధనలు రద్దు చేయొద్దని ఎక్కడా చెప్పలేదని గుర్తుచేశారు. ఎన్జేఏసీ చట్టాన్ని ప్రస్తావిస్తూ.. 2015-16లో పార్లమెంటు రాజ్యాంగ సవరణతో చట్టం చేసిందని. రికార్డు ప్రకారం మొత్తం లోక్‌సభ ఏకగ్రీవంగా ఓటు వేసిందని గుర్తుచేశారు. సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తులను నియమించే కొలీజియం వ్యవస్థను రద్దు చేసేందుకు ఉద్దేశించిన ఎన్జేఏసీ చట్టాన్ని రాజ్యాంగ విరుద్ధమని పేర్కొన్న సుప్రీంకోర్టు గతంలో కొట్టేసింది. దీనిపై స్పందించిన ఉపరాష్ట్రపతి.. ఈ సభలో పాల్గొన్న వారిని ఉద్దేశించి ఓ విజ్ఞప్తి చేస్తున్నానని, మీరంతా న్యాయపరంగా ఉన్నత వర్గమని, ఆలోచనాపరులు, మేధావులని, దయచేసి ప్రపంచంలో ఒక రాజ్యాంగ నిబంధనను రద్దు చేసిన సందర్భం ఉంటే చెప్పాలని కోరారు.

ఏమైందో...

## ఆస్పత్రుల్లో ఈడీ తనిఖీలు

గుంటూరు, విజయవాడలోని పలు ఆస్పత్రులు, పలువురి ఇళ్లపై ఈడీ, ఐటీ అధికారులు దాడులు నిర్వహించారు. గుంటూరులోని మంగళగిరి ఎన్ఆర్ఐ ఆస్పత్రిలో ఈడీ, ఐటీ అధికారులు నాలుగు బృందాలుగా విడిపోయి సోదాలు నిర్వహించారు. ఆస్పత్రుల్లోని రికార్డులను పరిశీలించారు. నిమ్మగడ్డ ఉపేంద్రనాథ్ ఇంట్లోనూ సోదాలు నిర్వహించిన అధికారులు, ఎన్ఆర్ఐ ఆస్పత్రి పాత మేనేజ్‌మెంట్ డైరెక్టర్ ఇళ్లలోనూ సోదాలు చేశారు. విజయవాడలోని అక్కినేని ఉమెన్స్ ఆస్పత్రిలో ఈడీ తనిఖీలు చేపట్టారు.

# ఏపీని అప్పులాంధ్రప్రదేశ్‌గా మార్చిన ఘనత వైసీపీదే

విజయవాడ రూరల్ మండలం నున్నలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో గన్నవరం నియోజకవర్గ ఇన్‌చార్జ్ బచ్చుల అర్జునుడు పాల్గొన్నారు. వైసీపీ ప్రభుత్వం ఏర్పడ్డాక ఈ నాలుగేళ్లల్లో ఎనిమిది లక్షల కోట్లు అప్పులు తెచ్చి రాష్ట్రాన్ని అప్పులు ఆంధ్రప్రదేశ్‌గా చేసిన ఘనత వారిదేనని, ఒక రాజధాని కట్టలేని వ్యక్తి మూడు రాజధానులు ఎలా కడతారని గొప్పలు చెప్పడం, కోర్టులతో మొట్టికాయలు వేయించుకోవడం జగన్‌కి అలవాటుగా మారిందన్నారు. రాష్ట్రానికి ఆదాయం తీసుకురాలేనటువంటి వ్యక్తి దుబారా ఖర్చులతో అవినీతిని ప్రోత్సహిస్తున్నారని అన్నారు.



LISTEN

విజయవాడ నున్నలో జరిగిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికిలో పాల్గొన్న టీడీపీ గన్నవరం ఇన్‌చార్జ్ బచ్చుల అర్జునుడు

# సంపాదకీయం

పార్టీ పాటలు

https://www.telugudesam.org/

ఆ సంవత్సరం ఈ రోజు

2021



ఈ రోజు కొణిజేటి రోశయ్య వర్ధంతి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, తమిళనాడు గవర్నర్‌గా వివిధ హోదాలలో పనిచేశారు.

40 వసంతాల తెలుగుదేశం

చైతన్యరథం

ఆదివారం, 4 డిసెంబర్ 2022






1991లో రాజీవ్ గాంధి హత్య అనంతరం జరిగిన అల్లర్లను నిరసిస్తూ ట్యాంక్ బండ్ మీద దీక్ష చేపట్టిన ఎన్టీఆర్‌ను పలకరిస్తున్న పార్టీ నాయకులు. మధ్యలో ఉన్నది చంద్రశేఖరరావు.

## టీచర్లపై సర్కార్ కుట్రపూరిత ప్రేమ

వైసీపీ అధికారంలోకి వచ్చాక సమాజ మార్గదర్శకులైన ఉపాధ్యాయుల ప్రతిష్టను తీవ్రంగా దిగజార్చింది. వారిని పాఠాలు  బోధించే విధులకు బదులు బోధనేతర పనులు అప్పగించి కించపరిచింది. మొబైల్ యాప్‌లలో ఫొటోలు, ముఖ హాజరు, నాడు-నేడు వంటి పనులు రుద్ది ఉత్తమ పౌరులను తీర్చిదిద్దవలసిన గురువులకు అవకాశమే లేకుండా చేసింది. పీఆర్సీ సమయంలో ఉపాధ్యాయ సంఘాలు గట్టిగా నిలవడంతో ఓర్వలేని జగన్ సర్కార్ వారిని నిబంధనల చట్రంలో బిగించింది. ఉపాధ్యాయ సంఘాలు ఎక్కువగా వామపక్షాల నేతృత్వంలో నడుస్తుంటాయి. అందుకని వారి ధిక్కార స్వరం కూడా గట్టిగానే ఉంటుంది. ఎన్నికల విధులలో కీలక పాత్ర పోషించేది ఉపాధ్యాయులు, ఉద్యోగులు అనేది అందరికీ తెలుసు. ఆ విధుల్లో వారు ఉంటే తమకు ఎన్నికల్లో నష్టం తప్పదని అనుమానిస్తున్న వైసీపీ ప్రభుత్వం అదును కోసం వేచి చూసింది. బోధనేతర విధులపై ఉపాధ్యాయుల్లో వ్యతిరేకత మరింతగా పెరగడం ప్రభుత్వానికి కలిసి వచ్చింది. వారికి మేలు చేస్తున్నామన్న భ్రమను కల్పించడానికి బోధ నేతర విధుల నుంచి విముక్తి కలిగిస్తూ చట్ట సవరణ చేసింది. ఈ అంశాల్లో ఎన్నికల డ్యూటీ కూడా వస్తుంది. టీచర్లకు ఎంత గొప్ప మేలు చేశామంటూ డప్పు కొట్టడం  మొదలెట్టింది. ఈ నిర్ణయంతో ఉపాధ్యాయులు ఏమి పొంగిపోవడం లేదు. తమలో ఉన్న వ్యతిరేకతను గ్రహించే ఎన్నికల విధులకు దూరం చేయాలన్న  దురాలోచనతో చట్టాన్ని సవరించిందని ఉపాధ్యాయులు,వారి సంఘం నేతలు చెప్పున్నారు.

## పోటెత్తిన జనంతో వణుకుతున్న వైసిపి

తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు కర్నూలు, గోదావరి జిల్లాలో జరిపిన రోడ్ షోలు, సభలకు జనం స్వచ్ఛందంగా పోటెత్తడంతో వైసీపీలో మొదలైన వణుకు నానాటికి తీవ్రతరమవుతున్నది. జేఏసీ పేరిట విశాఖలో జరిపిన గర్జన ఎవరికి వినిపించలేదు. ఉత్తరాంధ్ర ప్రజలు దానిని ఏమాత్రం పట్టించుకోలేదు. అందుకే ఈసారి జేఏసీ ముసుగు తీసేసి పార్టీ పరంగానే కర్నూలులో మూడు రాజధానుల గర్జన వినిపించాలని ఆశిస్తున్నది. దీనిని విజయవంతం చేసేందుకు పాఠశాలలు, కళాశాలలు లక్ష్యంగా వాటి యాజమాన్యాలకు టార్గెట్ విధిస్తున్నారు. అక్కడైనా గర్జన వినిపిస్తుందో లేదో వేచి చూడాలి.

## ఏపీలో రైతుల మెడకు రుణపాశం: అప్పుల ఊబిలో 93.2 శాతం కుటుంబాలు




ఎస్.ఎస్.ప్రసాద్

ఆంధ్రప్రదేశ్‌లో రైతాంగం అప్పుల ఊబిలో కూరుకుపోయింది. తాజా గణాంకాల ప్రకారం రాష్ట్రంలో 93.2 శాతం రైతులు రుణభారంతో తల్లడిల్లుతున్నారు. ఒక్కొక్క రైతు కుటుంబంపై సగటున 2,45,554 రూపాయల రుణభారం వుంది. అన్నదాతలపై అత్యధిక రుణభారం వున్న రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానంలో వుంది. రాష్ట్రంలో సంస్థాగత రుణాలు 49.6 శాతం మంది రైతులకు మాత్రమే అందుతున్నాయి. అందువల్ల మిగిలిన వారంతా వ్యవసాయ ఖర్చులు, ఇతర కుటుంబ అవసరాల కోసం ప్రయివేటు



సంస్థలు, వడ్డీ వ్యాపారులను ఆశ్రయించాల్సిన అనివార్య స్థితి నెలకొని వున్నది. వాణిజ్య బ్యాంకుల ద్వారా ఆంధ్రప్రదేశ్లో 34.1 శాతం మంది రైతులు రుణం పొందుతున్నారు. జాతీయ స్థాయి సగటు రుణభారం 57 శాతం కంటే ఆంధ్రప్రదేశ్‌లో రైతు రుణభారం 221 శాతం అధికంగా వుండటం ఆందోళన కలిగించే అంశమే. అదేవిధంగా దేశవ్యాప్తంగా ప్రతి రైతు కుటుంబం పైనా 74,121 రూపాయలు మాత్రమే రుణమున్నట్లు సర్వేలు స్పష్టం చేస్తున్నాయి. రైతులపై రుణభారం అధికంగా వున్న రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ తర్వాత కేరళ, పంజాబ్ రాష్ట్రాలున్నాయి. తెలంగాణలో రైతు రుణభారం  91.7 శాతం వుంది. అయితే తెలంగాణలో ఒక్కొక్క రైతుకుటుంబం పైన రుణభారం ఆంధ్రప్రదేశ్ కంటే స్వల్పంగా ఎక్కువ వున్నది. తెలంగాణలో ఆ మొత్తం 1,52,113 రూపాయలుగా ఉంది. జాతీయ  సర్వే ప్రకారం దేశంలోని ఒక్కో రైతు కుటుంబం సగటు అప్పు 74,121 రూపాయలకు చేరింది. గడచిన దశాబ్దకాలంలో ఆ మొత్తం కేవలం 47వేల రూపాయలు మాత్రమే వుంది. క్రమేపీ ఆ రుణభారం పెరిగి ప్రస్తుతం 57 శాతం అధికమయింది. అదేవిధంగా రుణ ఊబిలో చిక్కుకున్న కుటుంబాల సంఖ్య దేశవ్యాప్తంగా 51.9 నుంచి 50.2 శాతంకు తగ్గినప్పటికి రుణ మొత్తం అధికం కావటం ఆందోళన కలిగించే అంశమే.

WATCH

LISTEN

చైతన్యరథం
https://www.telugudesam.org/

# ప్రజావాణి



రాజధాని విషయంలో జగన్ ప్రతిపక్షనాయకుడిగా ఉన్నప్పుడు ఒక మాట, ఇప్పుడొక మాట మాట్లాడుతున్నారు. పాలనంతా అస్తవ్యస్తంగా మారింది. వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం తప్పదు. - మీనాక్షినాయుడు, మాజీ ఎమ్మెల్యే

## ఏమన్నారంటే



### టిడిపి హయాంలో గుజరాత్‌తో పోటీ: ధూళిపాళ్ల నరేంద్ర

టిడిపి ప్రభుత్వ హయాంలో పెట్టుబడుల ఆకర్షణలో గుజరాత్‌తో పోటీపడిన ఏపీ, జగన్ పాలనలో దేశంలోనే అథమస్థానానికి చేరి 14వస్థానానికి దిగజారిందని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర అన్నారు. జగన్ జే ట్యాక్స్, వైసీపీ నేతల వేధింపులతో పారిశ్రామిక వేత్తలు పలాయనం చిత్తగిస్తున్నారని, ఈ విషయాన్ని పారిశ్రామికవేత్తలే బహిరంగంగా చెబుతున్నారని తెలిపారు. కాకినాడ సీ పోర్ట్, కాకినాడ ఎస్ఈజెడ్ పోర్ట్ వాటాలు జగన్ బినామీ అరబిందో సంస్థకు ఎలా దక్కాయి? ట్రాన్స్‌ఫార్మర్లు తయారుచేసే షిర్డీసాయి ఎలక్ట్రికల్స్‌కు సోలార్ టెండర్లు కట్టబెడితే వేల కోట్ల పెట్టుబడులు వస్తాయా? అని ప్రశ్నించారు.



### వైసీపీ గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి: వర్ల రామయ్య

టిడిపి అధినేత చంద్రబాబు పర్యటనలకు పోటెత్తుతున్న జనసమూహాలను చూసి, జగన్ గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని, అందుకే నిన్నటివరకు గాల్లో తిరిగిన ముఖ్య మంత్రి అహంవీడి నేలకు దిగాడని, కొత్తగా అక్కాబావా బాగున్నారా అంటూ పలకరింపులు మొదలెట్టాడని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య విమర్శించారు. సొంత బాబాయ్ వివేకా హత్యకేసు పొరుగు రాష్ట్రానికి బదిలీ అయినప్పుడే వైసీపీ ప్రభుత్వం మానసికంగా చచ్చిపోయిందన్నారు. బాబాయ్‌ని చంపినవారిని శిక్షించి, తనకుటుంబానికే న్యాయం చేసుకో లేనివాడు, తమకేం న్యాయం చేస్తాడని రాష్ట్ర ప్రజలంతా అనుకుంటున్నారన్నారు.



### రాయలసీమ అభివృద్ధి టీడిపితోనే సాధ్యం: మాజీ మంత్రి పల్లె

రాయలసీమ సమగ్రాభివృద్ధి ఒక్క తెలుగుదేశం ప్రభుత్వంలోనే సాధ్యమని మాజీ మంత్రి పల్లె రఘునాథ రెడ్డి పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ప్రారంభమైన "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి " కార్యక్రమంలో భాగంగా శనివారం నాడు ఆయన ఒడిసి మండలం టీ. కుంట్లపల్లి గ్రామ పంచాయితీలో పర్యటించారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో రాయలసీమ పెండింగ్ ప్రాజెక్టుల నిర్మాణాలకు అయిదేళ్ల కాలంలో రూ.10,747 కోట్లు ఖర్చు చేస్తే వైసీపీ అధికారంలోకి వచ్చి మూడున్నరేళ్లు గడిచినప్పటికి కేవలం 30 శాతం కూడా ఖర్చు చేయలేని దుస్థితిలో ఉందన్నారు.




### మా ఆస్తి మీద జగన్ బొమ్మలు ఏంటి: బచ్చుల అర్జునుడు

2019 ఎన్నికల్లో ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ రాష్ట్రాన్ని ఏవిధంగా పాలిస్తున్నాడో అందరూ గమనిస్తున్నారని ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు పేర్కొన్నారు. చంద్రబాబు హయాంలో ఇళ్ళు ఇచ్చిన విషయాన్ని మర్చిపోరాదన్నారు. కొందరు ఇళ్ళ నిర్మాణం చేసుకుంటే బిల్లు చెల్లించాం. ఈ ప్రభుత్వం వచ్చాక బిల్లులు చెల్లింపులు నిలిపివేసింది. మా తాత ముత్తాతలు ఇచ్చిన ఆస్తి భూమి మీద ఆయన బొమ్మలు ఏంటి? అసలు ఊళ్ళల్లో ఏనాడైనా ఉందా ? ప్రజలు చర్చించుకుంటున్నారు ఈ ముఖ్యమంత్రి ఎప్పుడూ దిగిపోతాడా అని ప్రజలంతా ఎదురు చూస్తున్నారన్నారు.

## ఇదేం ఖర్మ



LISTEN

తీర గ్రామాలు గుల్లవుతున్నాయి. ఇసుక మాఫియా రెచ్చిపోతోంది. అక్రమ తవ్వకాలు సాగిస్తోంది. పర్యావరణ నిబంధనలను భేఖాతర్ చేస్తోంది.



LISTEN

కాలంచెల్లిన కరెంట్ స్తంభాలు కూలేందుకు సిద్ధంగా ఉన్నాయి. ఎప్పుడు కూలిపోతాయోనని ప్రజలు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు.

# తాళ్లే ఆధారం

## చదువుకోవాలంటే తప్పని సర్కస్ ఫీట్లు

### ఆవేదన



ఆ గ్రామ విద్యార్థులు చదువుకోవాలంటే సర్కాస్ ఫీట్లు తప్పనిసరి. మిలటరీ, ఆర్మీ ట్రైనింగ్‌లో ఇచ్చే ఫీట్లు ఆ గ్రామం వారు విద్యార్థి దశలో చేసేస్తున్నారు.
చదువుకోవాలంటే వాగు దాటాల్సిందే. క్షేమంగా దాటితే ఆ రోజు స్కూల్‌కి లేదా కాలు జారితే నేరుగా గంగమ్మ ఒడిలోకే. అంతటి సాహసోపేతమైన ఫీట్లు చేస్తున్నారు ఆ గ్రామ విద్యార్థులు. విద్యార్థులే కాదు ఇంచుమించు ఆ గ్రామంలో ఉన్న వారంతా ఇలాంటి ఫీట్లు చేయాల్సిందే. ఈ గ్రామం అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలంలో ఉంది. బందమామిడి గ్రామస్తులు ప్రాణాలను ఫణంగా పెడుతున్నారు. ఈ గ్రామంలో సుమారు 40 కుటుంబాల్లో 400 మంది ఉన్నారు. విద్యార్థులు స్కూల్‌కు వెళ్లాలన్నా, గ్రామస్తులు నిత్యావసరాలు తెచ్చుకోవాలన్నా ప్రమాదకరంగా మారిన వాగు దాటాల్సిందే. ఇక్కడ వేరే రోడ్డు, వంతెన లేక గ్రామస్థులే మూడు వైర్లను చెట్లకు కట్టి ప్రాణాలకు తెగించి రోప్‌వే ప్రయాణం చేస్తున్నారు. ప్రభుత్వ అధికారులు, అధికార నాయకులు పట్టించుకునే వారు లేరని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



పర్యాటకం.. సంస్కృతి

చైతన్యరథం

https://www.telugudesam.org/



టూర్లకు వెళ్లేవారు మీ వస్తువులను 'స్మార్ట్'గా 'ప్యాక్' చేస్తే, ప్రయాణం హాయిగా ఉంటుంది. లగేజీ ప్యాకింగ్ గందరగోళంగా ఉంటే ప్రయాణం క్లిష్టంగా ఉంటుంది.

– రాందేవ్, టూరిస్ట్ గైడ్

# వింటర్‌లో ఎంజాయ్ చేయాలంటే ఈ ప్రదేశాలకు వెళ్లాల్సిందే..!



వింటర్‌లో ప్రయాణాలంటే చాలా మందికి ఇష్టం. కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి టూర్ ప్లాన్ చేసుకుంటుంటారు. ఈ సందర్భంగా శీతాకాలంలోని భారతదేశంలో సందర్శించాల్సిన అందమైన ప్రదేశాలను, ఆ ప్రదేశాలు ఎక్కడెక్కడ ఉన్నాయో ఈ వారం పర్యాటకం స్పెషల్‌లో తెలుసుకుందాం.

1. గుల్మార్గ్: భారతదేశంలోని ఉత్తర రాష్ట్రమైన కశ్మీర్‌లో ఉన్న ఒక అద్భుతమైన హిల్ స్టేషన్. అందమైన మంచు కారణంగా శీతాకాలంలో ఇది బాగా ప్రాచుర్యం పొందింది. గుల్‌మార్గ్‌లోని మంచుతో నిండిన దృశ్యాలు అందంగా కనిపిస్తాయి. సాహస ప్రియులు ఇక్కడ ట్రెక్కింగ్‌ను ఆనందిస్తారు.
2. సిమ్లా: మంచు కురిసే శీతాకాలంలో సిమ్లా, కుఫ్రీ చాలా అందంగా కనిపిస్తాయి. హిమాచల్ ప్రదేశ్ రాజధాని సిమ్లా చుట్టూ కొండలు, మంచుతో కప్పబడిన అడవులు ఉంటాయి. ఇవి నగరాన్ని అందంగా చూపిస్తాయి. మాల్ రోడ్‌లో అనేక రెస్టారెంట్‌లు ఉంటాయి. అందమైన హిమాలయాల విశాల దృశ్యాలను ఆస్వాదించడానికి ఇది ఒక మంచి ప్రదేశం.
3. వాయనాడ్: చలికాలంలో మీకు చల్లని హిల్ స్టేషన్‌లు నచ్చకపోతే మీరు కేరళలో ఉన్న అందమైన దక్షిణ నగరం వయనాడ్‌ని సందర్శించవచ్చు. ఇక్కడి ఆహారం, సంస్కృతి, చరిత్ర మీకు ఆశ్చర్యాన్ని కలిగిస్తాయి. వయనాడ్ సంవత్సరం పొడవునా దేశం నలుమూలల నుంచి పర్యాటకులను ఆకర్షిస్తుంది.
4. హిమాచల్‌లోని మరో అందమైన హిల్ స్టేషన్ డల్హౌసీ. శీతాకాలంలో సందర్శించడానికి డల్హౌసీ ఉత్తమమైన ప్రదేశాలలో ఒకటి.
5. గోవా ఒక అద్భుతమైన ప్రదేశం. ఇది సందర్శించడానికి మంచి ప్రదేశం. ఈ సమయంలో ఈ స్థలాన్ని సందర్శించడం ద్వారా మీ కొత్త సంవత్సరాన్ని ప్రారంభించండి. ఆహ్లాదకరమైన వాతావరణం, నిర్మలమైన బీచ్‌లు, నైట్‌క్లబ్‌లు, వివిధ రకాల వాటర్ స్పోర్ట్స్, పార్టీలను ఆస్వాదించండి.

కళలు



## గిరిజనుల ఆనంద నృత్యం.. థింసా...

అరకు లోయలో ప్రసిద్ధమైన నృత్యాలలో థింసా నృత్యం ఒకటి. అన్ని వర్గాల వారు థింసా నృత్య కార్యక్రమాలలో పాల్గొంటారు. గిరిజనులకు, ఈ కార్యక్రమాలు అంతులేని ఆనందానిస్తాయి. థింసా నృత్యం అందరినీ అలరించడమే కాక, గ్రామీణ ప్రజల మధ్య సఖ్యతనూ, సుహృద్భావాన్ని పెంపొందిస్తుంది. థింసా నృత్యాన్ని చైత్ర పర్వంలోనూ, వివాహ సమయంలోనూ, పండుగ పర్వ దినాలలోనూ ప్రదర్శిస్తారు. థింసా నృత్యంలో విలక్షణమైన, సంగీత వాయిదాలున్నాయి. తుండి, మోరి, డప్పు మొదలైన సాంప్రదాయ వాయిద్యాల సహకారంతో లయబద్ధంగా సాగుతుంది. ఈ నృత్యంలో కళాకారుల్ని ఉత్తేజ పర్చడానికి మధ్య మధ్య జోడు కొమ్ము బూరలను ఊదుతారు. స్త్రీ పురుషులందరూ రంగు రంగుల దుస్తులను అలంకరించుకుని నృత్యానికి హాజరవుతారు. థింసా నృత్యం ఎనిమిది రకాలున్నాయి. అలా గిరిజనులు జీవిత విధానాలను సాగించుకుంటూ ఆనందం కోసం, సంగీతాన్ని నృత్యాన్ని వాయిద్యాన్నీ జోడించి ఎన్నో కళా రూపాలను సృష్టించుకున్నారు.



## కుల వృత్తులు కనుమరుగవుతున్నాయ్..!

పురాతన కాలం నుంచి పల్లెల్లో అనేకమంది కుల వృత్తులపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. కుల వృత్తుల జీవన విధానం కూడా విచ్ఛిన్నమైపోతుంది. కరువు కాటకాలు వచ్చి వర్షాలు కురవకపోవడంతో పంటలు పండకపోవడంతో కులవృత్తుల విధానంలో కూడా మార్పులు వచ్చాయి. రానురానూ నూతన సాంస్కృతిక విధానంలో మార్పులు గతంలో కులవృత్తి వారు పొలం పనుల్లో సహాయం చేస్తూ వారికి కావాల్సిన పనిముట్లు తయారు చేసి ఇవ్వడమే కాకుండా రైతుల సంస్కృతిలో సామాజికపరంగా కూడా విడదీయలేని బాంధవ్యాలు కలిగి ఉంటారు. ఇదంతా ఒకప్పటి మాట.. ఇప్పుడు వేగంగా విస్తరిస్తున్న యాంత్రీకరణతో కులవృత్తులు కనుమరు గవుతున్నాయి. నేడు వారి జీవన విధానం దుర్భరంగా మారింది.


చైతన్యరథం

https://www.telugudesam.org/

ఢిల్లీ మద్యం కుంభకోణంలో పంజాబ్, ఢిల్లీ, తెలంగాణ ముఖ్యమంత్రుల పాత్ర ఉంది. ఢిల్లీ, పంజాబ్ మద్యం పాలసీలో భారీగా అవినీతి జరిగింది. లోతైన దర్యాప్తు జరపాలి.

- తరుణ్ చుగ్, తెలంగాణ బీజేపీ ఇన్‌చార్జి






# మా పాలనకు ముస్లిం దేశాలు మురుస్తున్నాయ్: నరేంద్ర మోదీ

గుజరాత్‌లో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ఒకవైపు ముస్లింలను ఆకర్షించే ప్రయత్నాలు. మరోవైపు కాంగ్రెస్‌పై మాటల తూటాలతో ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగించారు. 2014లో తాను అధికారం చేపట్టిన తర్వాత సౌదీ అరేబియా వంటి ఇస్లామిక్ దేశాలతో అంతకుమందెన్నడూ లేని విధంగా భారత్ బలమైన సంబంధాలను పెంపొందించు కుందని అన్నారు. డిసెంబర్ 5న 93 స్థానాలకు జరిగే రెండో విడత అసెంబ్లీ ఎన్నికల ప్రచారం ముగింపు రోజున, ఉత్తర గుజరాత్‌లోని పటాన్ పట్టణం, ఆనంద్ జిల్లాలోని సోజిత్రా, బనస్కాంత జిల్లాలోని కాంక్రెజ్ గ్రామం, అహ్మదాబాద్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీల్లో మోడీ విస్తృతంగా ప్రచారం చేశారు. అహ్మదాబాద్ రోడ్ షోకు నాయకత్వం వహించిన తర్వాత ఎన్నికల ర్యాలీని ఉద్దేశించి ఆయన కాంగ్రెస్‌పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. వ్యక్తిగత అవసరాల కోసం, కుటుంబం, బంధువుల మేలుకోసం మాత్రమే విపక్షాలు పనిచేస్తాయని ఆయన దుయ్యబట్టారు. '2014 తర్వాత భారత్ ఇస్లామిక్ దేశాలతో బలమైన సంబంధాలను పెంచుకుంది. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యుఏఈ), సౌదీ అరేబియా, బహ్రెయిన్ వంటి దేశాలు నాకు అత్యున్నత పురస్కారాలు ప్రదానం చేయడం నాతో పాటు ప్రతి గుజరాతీకి గర్వకారణం. బహ్రెయిన్, అబుదాబిలో కూడా హిందూ దేవాలయాలు నిర్మించ నున్నారని ప్రధాని తెలిపారు. దేశానికి ప్రథమస్థానం కల్పించడమే బీజేపీ లక్ష్యమని తేల్చి చెప్పారు.

కక్షలు

## కరుడు గట్టిన రౌడీషీటర్ రాజు థేట్ కాల్చివేత

కరడుగట్టిన రౌడీ షీటర్ రాజు థేట్ శనివారం సికార్ జిల్లాలో కొందరు గుర్తుతెలియని వ్యక్తుల కాల్పుల్లో మరణించాడు. ఉద్యోగనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో అతని ఇంటి మెయిన్ గేట్ వద్ద ఈ ఘటన జరిగిందని పోలీసులు తెలిపారు. మూడుసార్లు థేట్‌పై కాల్పులు జరిపినట్లు ఎస్‌పీ కున్వర్ రాష్ట్రదీప్ తెలిపారు.



నివారణకు

## ముంబై-అహ్మదాబాద్ రైలు మార్గంలో కంచెలు

తరచూ పశువుల ప్రమాదాలకు కారణమవుతుండడంతో మే 2023 నాటికి ముంబై - అహ్మదాబాద్ మార్గంలో కంచెలు ఏర్పాటు చేస్తామని పశ్చిమ రైల్వే తెలిపింది. ఈ మార్గంలో కంచెల నిర్మాణానికి రూ.264 కోట్లు ఖర్చవుతుందని అంచనా. రెండు నెలల్లో వందేభారత్ ఎక్స్‌ప్రెస్ పశువులను ఢీకొన్న కేసులు నాలుగు జరిగాయి.



విధి రాత

## చిమ్నీ కూలి అయిదుగురు మృతి

అసోంలోని కచార్ జిల్లాలో ఇటుక బట్టీలో ఇటుకల్ని కాల్చే క్రమంలో మండుతున్న చిమ్నీ కూలిపోవడంతో ఇద్దరు మైనర్లు సహా ఐదుగురు వ్యక్తులు మరణించారు. ఎనిమిది మంది గాయపడ్డారు. ఆసుపత్రికి తరలించిన క్షతగాత్రులలో ఎక్కువ మంది బీహార్‌కు చెందిన కార్మికులని పోలీసులు చెప్పారు. చిమ్నీ, బట్టీ కూడా పాతవేనని స్థానికులు చెప్పారు.

దారుణం

## అభిషేక్ బెనర్జీ ర్యాలీ సమీపంలో భారీ పేలుడు, ఇరువురు మృతి



పశ్చిమబెంగాల్‌లోని పూర్బ మేదినిపూర్ జిల్లాలో టీఎంసీ జాతీయ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీ ప్రసంగించాల్సి ఉన్న బహిరంగ సభకు సమీపంలో భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందగా, పలువురు గాయపడ్డారు. సభాస్థలికి 1.5 కిలోమీటర్ల దూరంలోని భూపతి నగర్ ప్రాంతంలో పేలుడు జరిగింది. ఘటనాస్థలి నుంచి రెండు మృత దేహాలను శనివారం ఉదయం వెలికితీశామని అధికారులు తెలిపారు. ఈ పేలుడుకు కారణంపై విచారణ జరుపుతున్నామని, బాంబు పేలడంతో ఒక మట్టి ఇల్లు కుప్పకూలిందని పోలీసు అధికారి ఒకరు తెలిపారు. ఈ ఘటనకు టీఎంసీనే కారణమని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షుడు దిలీప్‌ఘోష్ ఆరోపించారు.

కుట్ర

## ఢిల్లీ ఎయిమ్స్‌లో కంప్యూటర్ల హ్యాకింగ్‌లో చైనా

ఢిల్లీలోని ఎయిమ్స్‌లో కంప్యూటర్లు హ్యాకింగ్‌లో చైనా ప్రధాన కార్యాలయంలో ఉన్న హ్యాకర్ల ప్రమేయం ఉన్నట్లు తేలిందని దర్యాప్తు వర్గాలు శుక్రవారం తెలిపాయి. చాలా వరకు డార్క్ వెబ్, దొంగిలించిన డేటాను విక్రయించడానికి ఉపయోగించారు. ఎయిమ్స్‌లో 40 కంటే ఎక్కువ ఫిజికల్ సర్వర్లు, 100 వర్చువల్ సర్వర్లున్నాయి. వీటిలో ఐదు రామ్‌సన్ వేర్ వల్ల దాడికి గురయ్యాయి. ఇండియాకు సంబంధించిన డేటా తస్కరణకు చైనా ప్రయత్నిస్తూనే ఉంది.

చైతన్యరథం
https://www.telugudesam.org/

భారతదేశం నాలో ఒక భాగం. ఎప్పుడూ నాతోనే ఉంటుంది. భారత మూడో అత్యున్నత పురస్కారం పద్మభూషణ్ అందుకున్నందుకు గర్వంగా, సంతోషంగా ఉంది.

-సుందర్ పిచాయ్, గూగుల్, ఆల్ఫాబెట్ సీఈవో






LISTEN

ఖతార్‌లో జరుగుతున్న ప్రపంచ ఫుట్‌బాల్ పోటీల సందర్భంగా తెలుగుదేశం పతాకాన్ని ప్రదర్శిస్తున్న ప్రవాసాంధ్రులు

# జీ 7, ఈయూతో రష్యా రాజీకి పశ్చిమ దేశాల ప్రయత్నాలు

బ్రస్సెల్స్ ఆంక్షల్ని పట్టించుకోకుండా ఈయూను కాదని చమురును ఇతర దేశాలకు విక్రయించడం రష్యాకు అసాధ్యం. రెండువైపులా ముడిపడిన సమస్యను ఇచ్చిపుచ్చుకునే ధోరణిలో పరిష్కరించుకునేందుకు జీ-7, ఈయూతో రాజీ తప్పదని రష్యాకు తెలియజేప్పేందుకు పశ్చిమ దేశాలు ప్రయత్నిస్తున్నాయి. ఉక్రెయిన్‌పై దాడులను ఆపడం, మరో పక్క చమురు సంక్షోభాన్ని నివారించడం రెండిటినీ కలిపి ఉభయ తారకంగా ఉంచేందుకు అటు పశ్చిమదేశాలు, ఇటు రష్యా ప్రయత్నిస్తున్నాయి. సంపన్న ప్రజాస్వామ్య దేశాలు జీ-7 సమూహం, యూరోపియన్ యూనియన్ మధ్య రాజకీయ స్థాయిలో గతంలో చర్చలు జరిపిన ధరల పరిమితి రష్యన్ ముడి చమురుపై ఈయూ ఆంక్షలతో అమలులోకి వస్తుంది. ఈయూకు ట్యాంకర్ నౌకల ద్వారా రష్యన్ క్రూడ్‌ను రవాణా చేయడాన్ని నిరోధిస్తుంది. ఇది మూడింట రెండొంతుల దిగుమతులను కలిగి ఉంది. ఈ రాజీ మార్గం వల్ల రష్యా బిలియన్ యూరోలను కోల్పోతుంది. ఈయూకు అనుగుణంగా సముద్ర మార్గంలో ఉన్న రష్యన్ ముడి చమురు బ్యారెల్‌కు 60 అమెరికన్ డాలర్ల గరిష్ట ధరపై ఆస్ట్రేలియా, జీ-7 ఏకాభిప్రాయానికి వచ్చాయి. బోస్టన్‌లో అమెరికా అధ్యక్షుడు బైడెన్, ప్రిన్స్ విలియం భేటీ అయ్యారు. ఎలాన్ మస్కని ఫ్రెంచ్ ప్రెసిడెంట్ మాక్రాన్ కలుసుకున్నారు. ఉక్రెయిన్‌పై దురాక్రమణతో లాభ పడకుండా రష్యాను నిరోధించడం, యుద్ధ ప్రతికూల ఆర్థిక స్పిల్ ఓవర్లను తగ్గించడమని 'జీ- 7' పేర్కొంది.

విచిత్రం..

## పార్శిళ్లలో కళ్లు, అక్షరాలు

ఆరు యూరోపియన్ దేశాల్లోని ఉక్రెయిన్ రాయబార కార్యాల యాలు, కాన్సులేట్లకు ఇటీవల జంతువుల కళ్లతో పాటు అక్షరా లతో కూడిన 'విచిత్రమైన' ప్యాకెట్లు అందాయని ఉక్రెయిన్ విదేశాంగ మంత్రి డిమిట్రో కులేబా తెలిపారు. హంగేరీ, నెదర్లాండ్స్, పోలాండ్, క్రొయేషియా, ఇటలీలోని ఉక్రేనియన్ రాయబార కార్యాలయాలు ఆ పార్శిళ్లను స్వీకరించాయి. తమ దేశస్థులను భయభ్రాంతుల్ని చేయడమే వీటి లక్ష్యమని డిమిట్రో కులేబా అన్నారు.

## కండక్టర్ చిప్‌ల స్మగ్లింగ్

నకిలీ బేబీ బంప్‌లో సెమీ కండక్టర్ చిప్‌లను స్మగ్లింగ్ చేస్తున్న మహిళను చైనాలో కస్టమ్స్ అధికారులు అరెస్టు చేశారు. తాను ఆరు నెలల గర్భవతినని ఆ మహిళ పేర్కొన్నట్లు అధికారులు తెలిపారు. ఆమె నుంచి 202 ప్రాసెసర్లు, తొమ్మిది స్మార్ట్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. దిగుమతి పన్నుల కారణంగా చైనాలో ఫోన్ల స్మగ్లింగ్ జరుగు తుంటుంది. స్మగ్లర్లు డజన్ల కొద్దీ పరికరాలతో పట్టుబడుతుంటారు.




అమెరికా సీక్రెట్ ఫైల్స్ లీక్ చేశారనే ఆరోపణలున్న ఇంటెలిజెన్స్ కాంట్రా క్టర్ ఎడ్వర్డ్ స్నోడెన్ రష్యా పాస్ పోర్ట్‌ను పొందినట్లు ప్రభుత్వ వార్తా సంస్థ టాస్ తెలిపింది. 2022 సెప్టెంబర్‌లో అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ రష్యా పౌరసత్వాన్ని మంజూరు చేశారు. ఇప్పుడు రష్యాకు విధేయుడిగా ప్రమాణం చేశాక పాస్‌పోర్టు పొందారు.

దాన్నాళ్లకు..

## అమెరికాలో బీ-21 స్టెల్త్ బాంబర్ ఆవిష్కరణ

అణు వార్‌హెడ్‌లను మోసుకెళ్లగల సామర్థ్యం గల బీ-21 స్టెల్త్ బాంబర్‌ను ముప్పై ఏళ్ల తర్వాత అమెరికా ఆవిష్కరించింది. ఇది మరొక విమానం కాదు. మనమందరం ఇష్టపడే రిపబ్లిక్‌ను రక్షించుకోవా లనే అమెరికా సంకల్పానికి స్వరూపమని అమెరికా రక్షణ మంత్రి లాయిడ్



ఎప్పుడైనా రెడీ

## న్యూస్టార్ట్ అణు ఒప్పందంపై చర్చలకు సిద్ధం

విషపూరితమైన రష్యా వ్యతిరేక ప్రవర్తనపై ఆరోపణలు చేసినప్పటికీ, అణు ఒప్పందంపై చర్చిం చేందుకు రష్యాతో కలవడానికి తాము ఇంకా సిద్ధంగా ఉన్నామని అమెరికా పేర్కొంది. ఈ వారం ప్రారంభంలో ఇరువైపులా మోహరించే అణు వార్‌హెడ్‌ల సంఖ్యను పరిమితం చేసిన 'న్యూ స్టార్ట్' అణు ఒప్పందంపై యూఎస్‌తో చర్చల నుంచి రష్యా విరమించుకుంది. చర్చలకు సిద్ధంగా ఉండాలని అమెరికా విదేశాంగ ప్రతినిధి చెప్పారు.

# చిత్రం





సినిమా విడుదలప్పుడు రిక్వెస్ట్ చేశాను. ఇప్పుడు మళ్లీ రిక్వెస్ట్ చేస్తున్నాను. స్టేజ్‌ల మీద దేవుడిని అనుకరించకండి. రీల్స్ చేయకండి. ఆ సంప్రదాయాలను పాటించేవాళ్ల మనసు నొచ్చుకుంటుంది

– రిషభ్ శెట్టి, కన్నడ హీరో





9

టాలీవుడ్‌లో సినిమా విడుదలలు జోరందుకున్నాయి. వచ్చే శుక్రవారం అంటే డిసెంబరు 9న స్ట్రయిట్, డబ్బింగ్‌లు కలుపుకుని దాదాపు 14 తెలుగు సినిమాలు విడుదల కానున్నాయి.

## పూజాహెగ్డే ఆశలన్నీ 'సర్కస్' పైనే

తెలుగుతోపాటు తమిళం, హిందీలో స్టార్ హీరోలతో నటిస్తుంది పూజా హెగ్డే. ఇటీవల ఆమె సక్సెస్ జోరు తగ్గినా, ఆఫర్స్‌పై ప్రభావం చూపించడం లేదు. అవకాశాల వరకు తన క్రేజ్ పనికొచ్చినా సక్సెస్ కూడా ఇక్కడ చాలా ముఖ్యమని ఆమెకు తెలుసు. అందుకే ప్రస్తుతం బాలీవుడ్ సినిమా 'సర్కస్' పై పూజా చాలా ఆశలు పెట్టుకుంది. రణ్‌వీర్ సింగ్ హీరోగా నటిస్తున్న ఈ సినిమాను దర్శకుడు రోహిత్‌శెట్టి రూపొందిస్తున్నారు. ఈ సినిమా తనకు నాయికగా భారీ హిట్ ఇస్తుందని ఆశిస్తోంది ఈ భామ. ఈ సినిమా విజయం సక్సెస్ అయితే బాలీవుడ్‌లో కూడా నిలదొక్కుకోవచ్చని పూజా ఆలోచన. తాజాగా ఈ చిత్ర ట్రైలర్ విడుదలై ఆకట్టుకుంది. ఈ నెల 23న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకొచ్చేందుకు సిద్ధమవుతోంది.



## 'ఆర్‌ఆర్‌ఆర్'కు మరో ఘనత, రాజమౌళికి ప్రతిష్ఠాత్మక అవార్డు

'ఆర్‌ఆర్‌ఆర్'కు మరో ఘనత దక్కింది. హాలీవుడ్‌లో ప్రతిష్ఠాత్మకంగా భావించే 'ది న్యూయార్క్ ఫిల్మ్ క్రిటిక్స్ సర్కిల్' అవార్డు ఈ చిత్రాన్ని వరించింది. అమెరికాలో తాజాగా నిర్వహించిన అవార్డుల ప్రదానోత్సవంలో 'ఆర్‌ఆర్‌ఆర్' చిత్రానికిగాను ఉత్తమ దర్శకుడిగా రాజమౌళి ఈ అవార్డు సొంతం చేసుకున్నారు. దీంతో జక్కన్నకు అభినందనలు చెబుతూ సినీ ప్రియులు పోస్టులు పెడుతున్నారు. వార్తా పత్రికలు, మ్యాగజైన్స్, ఆన్‌లైన్ పబ్లికేషన్స్‌కు సంబంధించిన పలువురు ప్రముఖులు ఒక బృందంగా ఏర్పడి 1935 నుంచి సినీ పరిశ్రమలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ఈ అవార్డులను అందజేస్తున్నారు. మరోవైపు ఈ సినిమా 'ఆస్కార్' బరిలోకి దిగిన విషయం తెలిసిందే.

# క్రీడలు

భారత్, బంగ్లాదేశ్ మధ్య తొలి వన్డే మ్యాచ్ డిసెంబర్ 4న జరగనుంది.




## బంగ్లాతో వన్డే సిరీస్‌కు షమీ దూరం, ఉమ్రాన్ మాలిక్‌కు అవకాశం

బంగ్లాతో వన్డే సిరీస్‌కు ముందు టీమిండియాకు ఎదురుదెబ్బ తగిలింది. గాయం కారణంగా సీనియర్ పేసర్ షమీ సిరీస్‌కు దూరమయ్యాడు. షమీ భుజం గాయంతో ఇబ్బందిపడుతున్నట్లు బీసీసీఐ తెలిపింది. షమీ స్థానంలో భారత యువ పేసర్ ఉమ్రాన్ మాలిక్‌కు జట్టులో ఛాన్స్ ఇచ్చినట్లు ట్వీట్ చేశారు. ఆస్ట్రేలియాలో జరిగిన టీ20 ప్రపంచకప్ తర్వాత షమీ తిరిగి వచ్చాడు.. ట్రైనింగ్ సెషన్‌లో చేతికి గాయమైంది. షమీ టెస్ట్ సిరీస్‌కు కూడా దూరమయ్యే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది.

### నేటి మ్యాచ్‌లు

ఇండియా x బంగ్లాదేశ్
(ఉ.11.30 నుంచి)

# నేడు భారత్ X బంగ్లా తొలి వన్డే తుదిజట్టులో ఉండేదెవరో?



2023 సంవత్సరంలో భారత్ వేదికగా వన్డే ప్రపంచకప్ జరగనుంది. దీంతో భారత జట్టు వన్డేలపై ఫోకస్ పెట్టింది. న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్ కోల్పోయిన టీమిండియా ఇప్పుడు బంగ్లాదేశ్ టూర్‌కి సిద్ధమైంది. ఆదివారం జరిగే తొలి వన్డేతో భారత్, బంగ్లాదేశ్ పర్యటనను మొదలుపెట్టనుంది. మూడు వన్డేల సిరీస్‌లో మూడు మ్యాచ్‌లు ఢాకాలోని షేర్ ఈ బంగ్లా నేషనల్ స్టేడియం వేదికగా జరగనున్నాయి. కివీస్ పర్యటనలో కుర్రాళ్లు ఎక్కువ మంది బరిలోకి దిగారు. కానీ, ఇప్పుడు పూర్తి బలగంతో బరిలోకి దిగనుంది టీమిండియా. రోహిత్ శర్మ, కోహ్లి, కేఎల్ రాహుల్ లాంటి స్టార్ ప్లేయర్లు బరిలోకి దిగనుండటంతో ఈ సిరీస్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ మ్యాచులో బరిలోకి దిగే టీమిండియా తుది జట్టుపై అందరి దృష్టి నెలకొంది. ఓపెనర్లుగా రోహిత్ శర్మ, శిఖర్ ధావన్ బరిలోకి దిగనున్నారు. వీరిద్దరికి వన్డే క్రికెట్‌లో మంచి రికార్డు ఉంది. ఇక విరాట్ కోహ్లి, కేఎల్ రాహుల్ మిడిలార్డర్‌లో చోటు దక్కించుకోవడం ఖాయం. వికెట్ కీపర్‌గా రిషబ్ పంత్‌కి ఛాన్స్ దక్కనుంది. శ్రేయస్ అయ్యర్ న్యూజిలాండ్ సిరీస్‌లో సత్తా చాటాడు. అయితే తుది జట్టులో చోటు దక్కడం అనుమానంగా ఉంది. ఇక, ఆల్ రౌండర్లుగా వాషింగ్టన్ సుందర్, అక్షర్ పటేల్ చోటు దక్కించుకునే ఛాన్స్ ఉంది. బౌలింగ్‌లో సిరాజ్ కీ రోల్ ప్లే చేయనున్నాడు. శార్దూల్ ఠాకూర్, దీపక్ చాహర్, ఉమ్రాన్ మాలిక్‌లు పేస్ బాధ్యతలు మోసే ఛాన్స్ ఉంది.

టీమిండియా తుది జట్టు అంచనా: రోహిత్ శర్మ (కెప్టెన్), శిఖర్ ధావన్, విరాట్ కోహ్లి, కేఎల్ రాహుల్, రిషబ్ పంత్, వాషింగ్టన్ సుందర్, అక్షర్ పటేల్, శార్దూల్ ఠాకూర్, దీపక్ చాహర్, మహ్మద్ సిరాజ్, ఉమ్రాన్ మాలిక్

చైతన్యరథం

రాయలసీమ వైసీపీ ఎమ్మెల్యేలకు చిత్తశుద్ధి ఉంటే పరిశ్రమల తరలింపు గురించి ముఖ్యమంత్రి జగన్‌ను ప్రశ్నించాలి. లేని పక్షంలో రాజీనామాలు చేయాలి.

- ఎ. అమర్నాథరెడ్డి, మాజీ మంత్రి






# ఇదేం ఖర్మ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం : ఉమామహేశ్వర నాయుడు

అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం ఎన్టీఆర్ భవన్‌లో ఇదేం ఖర్మ కార్యక్రమంపై ఇన్‌చార్జ్ ఉమామహేశ్వర నాయుడు ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాబిన్ శర్మ బృందంలోని పరిశీలకులు హాజరుకాగా నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన కన్వీనర్లు, క్లస్టర్ ఇంచార్జ్‌లు పాల్గొన్నారు. అనంతరం ఉమామహేశ్వర నాయుడు మాట్లాడుతూ పార్టీ అధిష్టానం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇదేం ఖర్మ కార్యక్రమాన్ని నియోజకవర్గంలో కూడా అన్ని పంచాయతీల పరిధిలో విజయవంతంగా పూర్తి చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి అన్ని స్థాయిల నాయకులు కార్యకర్తలు సహకరించాలని కోరారు. ఇందుకు సంబంధించిన సామాగ్రి కూడా సంబంధిత మండలాల బాధ్యులు తీసుకెళ్లాలని సూచించారు. కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికలను విడుదల చేశారు.





## పేకాట శిబిరాలు మూయించాలి: టిడిపి ఎమ్మెల్యే అనగాని

కృష్ణా నదీతీరాన వున్న దిబ్బలు, ద్వీపాలలో వైసీపీ నాయకుల ఆధ్వర్యంలో యధేచ్ఛగా జూద కేంద్రాలు నిర్వహిస్తున్నారని టిడిపి ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ ఆరోపించారు. వాటి వల్ల వందల కోట్లు రూపాయలు చేతులు మారుతూ ఎన్నో కుటుంబాలు వీధిన పడుతున్నాయన్నారు. వాటిని నియంత్రించేందుకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సీఎం జగన్‌కు అనగాని రాసిన లేఖను శనివారం పత్రికలకు విడుదల చేశారు. 2020లో జూద నియంత్రణ బిల్లుపై శాసనసభలో చర్చ సందర్భంగా ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ నెరవేరలేదన్నారు. నిజాంపట్నంలో వైసీపీ ఎంపి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో జరుగుతున్న జూద కేంద్రాలపై అసెంబ్లీలో ప్రస్తావన చేస్తే, తక్షణ చర్యలు ఆదేశించినా నేటి వరకు చర్యలు లేవని అనగాని పేర్కొన్నారు. రేపల్లె సమీపంలోని నదీ పరీవాహక ప్రాంతంలో యధేచ్ఛగా పేకాట శిబిరాలు నిర్వహిస్తున్నారని ఆయన చెప్పారు. ప్రకృతికి, మానసిక ఉల్లాసానికి నిలయాలుగా వుండాల్సిన ప్రాంతాలు పేకాట నిర్వహణకు చిరునామాగా మారాయని అనగాని ఆ లేఖలో ప్రస్తావించారు. నదీ తీర ప్రాంతాలకు వెళ్లేందుకు సామాన్య ప్రజలపై పలు ఆంక్షలుంటాయని, పేకటరాయుల్లు మాత్రం యధేచ్ఛగా వెళ్తున్నారని చెప్పారు. ఆయా ప్రాంతాలకు రాష్ట్రం నలుమూలల నుంచే గాక ఇతర రాష్ట్రాల నుంచి సైతం పేకాట ఆడేందుకు వస్తున్నారని చెప్పారు. రేపల్లె నదీ తీర ప్రాంతంలో జరుగుతున్న పేకాట క్లబ్‌లను మూసివేయించి, నిర్వహకులపై చర్యలు తీసుకోవాలన్నారు.

## సంక్షిప్తం

### ప్రమాదం

కాకినాడ, తుని జాతీయ రహదారిపై ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. నడిచి వెళ్తున్న భవానీ భక్తులపైకి కారు దూసుకెళ్లింది. ఈ ఘటనలో ఇరువురు భక్తులు అక్కడికక్కడే మరణించారు. కారు డ్రైవర్ పరారైయ్యాడు. అక్కడి చేరుకున్న పోలీసులు కారు స్వాధీనం చేసుకున్నారు.

### కలకలం

ఏలూరు జిల్లాలో బంగారు నాణేల కలకలం రేగింది. పైపులైన్ తవ్వుతుండగా ఒక మట్టి కుండలో 18 బంగారు నాణేలు ఉన్నట్టు రైతులు గుర్తించారు. వెంటనే సంబంధిత తహశీల్దార్‌కు రైతులు సమాచారమిచ్చారు. కొయ్యలగూడెం మండలం ఏడువాడలపాలెంలో జరిగింది.

### మోసం

తిరుపతి రుయా ఆస్పత్రిలో దళారుల బెడద అధికమైంది. సదరమ్, ఇతర మెడికల్ సర్టిఫికెట్లు ఇప్పిస్తామంటూ మోసం చేస్తున్న ఇరువురిని అధికారులు పోలీసులకు అప్పగించారు. నిందితుల దగ్గర నుంచి నకిలీ ఐడీ కార్డులు, అప్లికేషన్లు స్వాధీనం చేసుకున్నారు.

## అప్రమత్తం

బంగాళాఖాతంలో అల్పపీడన ద్రోణి ఏర్పడింది. ఇది ఏడో తేది నాటికి వాయుగుండంగా మారగలదని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ ద్రోణి పుదుచ్చేరి, తమిళనాడు దిశగా పయనించి వాయుగుండం మారింది. ఆ వాయుగుండం ప్రస్తుతం దిశ మార్చుకొని కోస్తాంధ్ర వైపు పయనిస్తున్నట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.



LISTEN

ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా యర్రగొండపాలెం నియోజకవర్గం ఎస్సీ పాలెంలో ఇంటింటికి తిరిగి సమస్యలు తెలుసుకుంటున్న గూడురి ఎరిక్షన్‌బాబు.

ఆవేదన

## జగన్ పాలనలో తరలిపోతున్న పరిశ్రమలు

జగన్ సీఎం అయిన తరువాత రాష్ట్రాభివృద్ధి అధమస్థానానికి చేరిందనడానికి పరిశ్రమలు పొరుగు రాష్ట్రాలకు తరలిపోవడమే నిదర్శనమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ అన్నారు. జగన్మోహనరెడ్డి ప్రభుత్వ బెదిరింపులు, వేధింపులు తాళలేక పరిశ్రమలు తరలిపోతున్నాయని పేర్కొన్నారు. తాజాగా అమరరాజా కంపెనీ తెలంగాణకు తరలిపోవడం చాలా బాధాకరమన్నారు.



ఆగడాలు

## వైసీపీ నేతల బూడిద మాఫియా: ఉమా

మైలవరం ఎమ్మెల్యే ఆగడాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని మాజీ మంత్రి దేవినేని ఉమమహేశ్వరరావు ఆరోపించారు. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా ఉమ నియోజకవర్గంలో పర్యటించారు. వైసీపీ నేతల బూడిద మాఫియా కారణంగా ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారన్నారు. ప్లాంట్ యాజమాన్యం చర్యలు తీసుకోవాలన్నారు.



# ఉప్పొంగిన ప్రజాసంద్రం

తెలుగుదేశం అధినేత గోదావరి జిల్లాల పర్యటనకు ఇటీవలి కాలంలో కనీవినీ ఎరుగని రీతిలో ప్రజలు స్పందించారు. వైసిపి ప్రభుత్వం అరాచకాలతో రాష్ట్రం ఎంత నష్టపోయిందో చూస్తున్న వివిధ వర్గాలు చంద్రబాబు నాయకత్వం కోసం ఎదురు చూస్తున్నాయని ఈ పర్యటన రుజువుచేసింది.









# వాడవాడలా ప్రజాస్పందన

తెలుగుదేశం పార్టీ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా 'ఇదేం ఖర్మ ఈ రాష్ట్రానికి' కార్యక్రమం జోరుగా సాగుతోంది. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాలలో పార్టీ నాయకులు, శ్రేణులు ఉత్సాహంగా పాల్గొంటున్నారు. నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక చర్యలపై అవగాహన కల్పిస్తున్నారు. పెద్ద సంఖ్యలో మహిళలు, యువకులు స్వాగతం పలుకుతున్నారు. తెలుగుదేశం ప్రభుత్వాన్ని తిరిగి అధికారంలోకి తీసుకురావాలన్న కసి, పట్టుదల ప్రతి ఒక్కరిలోనూ కానవస్తుంది.



మచిలీపట్నం నగరంలో



తుని నియోజకవర్గంలో



కనిగిరి నియోజకవర్గంలో



పెనమలూరు నియోజకవర్గంలో



రాజానగరం నియోజకవర్గంలో



అమలాపురం నియోజకవర్గంలో



మాడుగుల నియోజకవర్గంలో



రాప్తాడు నియోజకవర్గంలో



తణుకు నియోజకవర్గంలో

# దివ్యాంగుల కార్పొరేషన్ ఏర్పాటుచేసిన ఘనత ఎన్టీఆర్‌దే!

- తెలంగాణా టీడిపి అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్
- ఎన్టీఆర్ భవన్‌లో ఘనంగా దివ్యాంగుల దినోత్సవం




హైదరాబాద్ (చైతన్యరథం). డిసెంబర్ 3: దేశంలో తొలిసారిగా దివ్యాంగుల కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ఘనత ఎన్టీఆర్ దేనని తెలంగాణా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ పేర్కొన్నారు. ఇకపై దివ్యాంగులకు ఉత్తమ సేవలందించే వ్యక్తులు, సంస్థలకు ఎన్టీఆర్ అవార్డులు అందజేయనున్నట్లు చెప్పారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని హైదరాబాద్ లోని ఎన్టీఆర్ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాసాని జ్ఞానేశ్వర్ హాజరు కాగా, వికలాంగుల కార్పొరేషన్ మాజీ చైర్మన్, సికింద్రాబాద్ పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు పిన్నమనేని సాయిబాబా అధ్యక్షత వహించారు. తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా టి.టిడిపి అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ... దివ్యాంగులను 3 కేటగిరీలుగా విభజించి పక్కా గృహాలను నిర్మించే పద్ధతి గతంలో ఉండేదని గుర్తు చేశారు. తెలుగుదేశం హయాంలో ప్రతిభాభారతి మంత్రిగా ఉన్న సమయంలో తాను మండలాధ్యక్షునిగా దివ్యాంగులందరికీ ఒకచోట పక్కా గృహాలు ఇవ్వాలని కోరగా, అందుకు అంగీకరించి అమలు చేశారని చెప్పారు. దివ్యాంగులకు ఏదో ఒక లోపం ఉన్నప్పటికీ భగవంతుడు వారికి నైపుణ్యం, శక్తి, ధైర్యాన్ని ఇస్తాడని అన్నారు.

**దళిత బంధు తరహాలో దివ్యాంగులకు రూ.10 లక్షలు ఇవ్వాలి: రావుల**

టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్రంలో 11 లక్షల మంది దివ్యాంగులు ఉన్నట్లు గుర్తించగా, ప్రభుత్వం 4 లక్షల మందికి మాత్రమే పెన్షన్లు ఇస్తోందన్నారు. గుర్తించిన దివ్యాంగులందరికీ పెన్షన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దివ్యాంగుల జనాభా నిష్పత్తి ప్రకారం వారికి రిజర్వేషన్లు కల్పించాలని అన్నారు. దళితబంధు మాదిరిగానే దివ్యాంగులకు రూ.10 లక్షలు ఆర్థిక సాయం అందించి వారి స్వయం ఉపాధికి ప్రభుత్వం తోడ్పడాలని కోరారు. దివ్యాంగుల డిమాండ్ల పరిష్కారం కోసం నిర్దిష్ట కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని సూచించారు.

దివ్యాంగుల కార్పొరేషన్ మాజీ చైర్మన్, సికింద్రాబాద్ పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు పి.సాయిబాబా మాట్లాడుతూ... మాకు శరీరానికి వైకల్యమే కానీ, మనసుకు కాదని అన్నారు. పెన్షన్లు ఇస్తే సరిపోతుందనే భావన కాకుండా సమాజంలో తమకు సరైన భాగస్వామ్యం కల్పించాలని కోరారు. కాసాని జ్ఞానేశ్వర్ నేతృత్వంలో దివ్యాంగుల సమస్యలను పరిష్కరించడంలో కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకుని కార్యక్రమాలను చేపడదామని అన్నారు. దివ్యాంగుల జాతీయ వేదిక అధ్యక్షులు కొల్లి నాగేశ్వర్ రావు మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీలో దివ్యాంగుల విభాగాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు కాసాని జ్ఞానేశ్వర్ దుప్పట్లను పంపిణీ చేశారు. రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి అజ్మీరా రాజునాయక్, రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి జాటోతు ఇందిర, రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి పెద్దోజు రవీంద్రాచారి, బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీపతి సతీష్, నల్లెల కిషోర్, బాలరాజు గౌడ్, నాగు నగేష్, జోగేందర్ సింగ్, విజయశ్రీ శాంతి, స్వప్న, అన్నపూర్ణమ్మ, ఉమామహేశ్వర్రావు తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ భృతి హామీ నెరవేర్చాలి!

- తెలుగుయువత సమావేశంలో టి.టిడిపి అధ్యక్షుడు జ్ఞానేశ్వర్
- టిడిపి చేసిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలి: రావుల



హైదరాబాద్ (చైతన్యరథం). డిసెంబర్ 3: నిరుద్యోగ యువతకు రూ.3016 భృతి హామీ నెరవేర్చాలని తెలంగాణా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్టీఆర్ భవన్లో తెలుగుదేశం పార్టీ అనుబంధ విభాగం తెలుగు యువత ముఖ్యనేతల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షుడు పొగాకు జయరాం చందర్ అధ్యక్షత వహించారు. తెలుగు యువత విభాగాన్ని బలోపేతం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై సమావేశంలో చర్చించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న టీడీపీ టీఎస్ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ... యువతకు పెద్దపీట వేయడంలో తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని అన్నారు. యువత, ప్రజల సమస్యలపై తెలుగు యువత పోరాటాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు.

**కొత్త ఉద్యోగాలు భర్తీచేయని ప్రభుత్వం: రావుల**

పొలిట్ బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ... ప్రస్తుత ప్రభుత్వం ఇస్తున్న నోటిఫికేషన్ల ద్వారా గతంలో ఎప్పటి నుంచో చెబుతూ వస్తున్న ఖాళీలను భర్తీ చేస్తున్నారే కానీ, కొత్త ఉద్యోగాలు ఇవ్వడం లేదని విమర్శించారు. నిరుద్యోగులకు ఉద్యోగం ఇవ్వాలి లేదంటే టీఆర్ఎస్ హామీ ఇచ్చిన ప్రకారం రూ.3016 నిరుద్యోగ భృతి అమలు చేయాలని డిమాండ్ చేశారు. దీని సాధన కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనకు శ్రీకారం చుట్టాలని పిలుపునిచ్చారు. తెలుగు యువత తరుపున పొగాకు జయరాం నేతృత్వంలో తెలంగాణలో యువత సమస్యలపై పోరాటం చేయడమే కాక, హైదరాబాద్ నుంచి విజయవాడ వరకు సైకిల్ యాత్ర కూడా చేపట్టారని గుర్తు చేశారు. తెలుగుదేశం ప్రభుత్వం ఎన్టీఆర్, చంద్రబాబు హయాంలో తెలంగాణలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు.

తెలుగు యువత అధ్యక్షులు పొగాకు జయరాం చందర్ మాట్లాడుతూ.. తెలుగు యువత తరపున 150 కార్యక్రమాలకు పైగా వేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షులు, తెలుగు యువత విభాగానికి ఇన్చార్జి బండి పుల్లయ్య, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు హరీష్, గోపికృష్ణ పాల్గొన్నారు.



## ఎన్టీఆర్ భవన్లో ఐటీడీపీ సమావేశం

హైదరాబాద్ (చైతన్యరథం). డిసెంబర్ 3: హైదరాబాద్ ఎన్టీఆర్ భవన్లో తెలుగుదేశం పార్టీ అనుబంధ విభాగం ఐటీడీపీ సమావేశం శనివారం జరిగింది. ఈ సమావేశానికి ఐటీడీపీ రాష్ట్ర అధ్యక్షులు హరికృష్ణ అధ్యక్షత వహించారు. సభ్యత్వ నమోదులో క్షేత్ర స్థాయిలో నాయకులు, కార్యకర్తలకు సహకరించడం, సోషల్ మీడియాలో పార్టీ చురుకుగా పనిచేయడం తదితర అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న టీడీపీ టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ... డబుల్ బెడ్ రూం ఇండ్ల పంపిణీ, ధరణి, నిరుద్యోగ సమస్యలు వంటి అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా ఐటీడీపీ చురుకుగా పనిచేయాలని అన్నారు.

## రాబోయేది పోరాటాల సమయం!



హైదరాబాద్ (చైతన్యరథం). డిసెంబర్ 3: హైదరాబాద్ ఎన్టీఆర్ భవన్లో తెలుగుదేశం పార్టీ అనుబంధ విభాగం లీగల్ సెల్ బలోపేతం చేయడంపై టీడీపీ టీఎస్ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ సమీక్ష చేశారు. ఈ సందర్భంగా లీగల్ సెల్ సలహాలు సూచనలను తీసుకున్నారు. సమావేశంలో కాసాని జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ... రాబోయే రోజులలో పార్టీకి పోరాటాల సమయమని అన్నారు. ప్రజల సమస్యలపై పార్టీ తీసుకునే పోరాటాల్లో కార్యకర్తలు, నాయకులపై వచ్చే ఏదైనా కేసులపై పార్టీ న్యాయ విభాగం వెంటనే స్పందించే విధంగా ఉండాలని సూచించారు. ప్రస్తుతం జిల్లాల్లో పార్టీ కార్యకర్తలు, నాయకులపై ఉన్న కేసుల విషయంలో ఎలా స్పందించాలో ఆలోచించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎంకె బోస్, కొల్లూరు లక్ష్మీనర్సింహారావు, లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు వెంకటేష్ యాదవ్, లీలా పద్మావతి, గొల్లపూడి రామారావు, కమిటీ సభ్యులు శ్రీవాణి అరుంధతి తదితరులు పాల్గొన్నారు.





## అస్వస్థతకు గురైన విద్యార్థులకు టిడిపి పరామర్శ

శింగనమల (చైతన్యరథం). డిసెంబర్ 3: శింగనమలలోని కస్తూరిబాయి గురుకుల పాఠశాలలో బాలికలకు ఫుడ్ పాయిజన్ కావడంవల్ల 45మంది అనారోగ్యానికి గురై ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అస్వస్థతకు గురైన విద్యార్థినులను టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఎంఎస్ రాజు పరామర్శించి, వారికి మెరుగైన చికిత్స అందించాల్సిందిగా ఆర్ ఎం. డ్యూటీ డాక్టర్లను కోరారు. బాలికలను పరామర్శించిన వారిలో ఉపాధ్యక్షుడు వెంకటప్ప, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి పరశురాం, జిల్లా ప్రధాన కార్యదర్శి బాల లోకేష్ యాదవ్, టీఎన్ఎస్ రాష్ట్ర నాయకుడు లక్ష్మీనరసింహ. నవీన్, ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వాగేష్ తదితరులు ఉన్నారు.

## టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థుల నిరసన




మంత్రాలయం (చైతన్యరథం). డిసెంబర్ 3: తెలుగునాడు విద్యార్థి సమాఖ్య (టిఎన్ఎస్ఎఫ్) మంత్రాలయం నియోజకవర్గం విభాగం ఆధ్వర్యంలో స్థానిక విద్యార్థులతో కలిసి మంత్రాలయంలో పెద్దఎత్తున నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా కర్నూలు జిల్లా అధ్యక్షుడు రామాంజినేయులు, రాష్ట్ర కార్యదర్శి చూడి శివమూర్తి, మంత్రాలయం నియోజకవర్గ అధ్యక్షుడు సుగాలి శంకర్ నాయక్, ఉపాధ్యక్షులు రామ చంద్రలు ఎమ్మార్వోకు వినతిపత్రం సమర్పించారు. అనంతరం కర్నూలు జిల్లా అధ్యక్షుడు రామాంజినేయులు, రాష్ట్ర కార్యదర్శి చూడి శివమూర్తి మాట్లాడుతూ రాష్ట్రం లో అత్యల్ప అక్షరాస్యత శాతం ఉన్నందువ... ప్రభుత్వ విద్యను ప్రోత్సహించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, సంక్షేమ హాస్టళ్ల ఏర్పాటు చేసి ప్రత్యేక నిధులతో విద్యాభివృద్ధి కోసం పాటుపడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ ఎఫ్ నాయకులు మహాదేవ జయ కృష్ణా బంగారయ్య వీరేశ్ మాట్లాడుతూ బడికి వెల్లాల్సిన విద్యార్థులు వలసకూలీలుగా మారడం దురదృష్ట కరమని. ప్రభుత్వం ఇప్పటికైనా మొద్దునిద్ర వీడి ప్రభుత్వ విద్యా సంస్థలు ఏర్పాటు చెయ్యాలన్నారు.



# టిడిపి కేంద్ర కార్యాలయంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు

### జగన్ ప్రభుత్వంలో విభిన్న ప్రతిభావంతులకు తీరని అన్యాయం: గోనుగుంట్ల

అమరావతి (చైతన్యరథం), డిసెంబర్ 3: అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ వేడుకలు విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంస్థ మాజీ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు ఆధ్వర్యంలో టిడిపి జాతీయ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా మాజీ ఎమ్మెల్సీ ఎఎస్ రామకృష్ణ, తెలుగుదేశం పార్టీ విభిన్న ప్రతిభావంతుల విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పూదోట ఆంటోని సునీల్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో గోనుగుంట్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ... రాష్ట్రంలో గత మూడున్నరేళ్లుగా జగన్ ప్రభుత్వం దివ్యాంగులపై వివక్ష చూపుతోందని ఆవేదన వ్యక్తంచేశారు.



దివ్యాంగులకు ఎటువంటి సంక్షేమ పథకాలు అమలుచేయకుండా తీరని అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నపుడు అర్హులైన దివ్యాంగులందరికీ మూడుచక్రాల సైకిళ్లు, మోటారు సైకిళ్లు ఉచితంగా అందజేశారని తెలిపారు. విభిన్న ప్రతిభావంతులైన అంధవిద్యార్థులకు ల్యాప్ ట్యాప్ లు, బధిరులకు స్మార్ట్ ఫోన్లు అందించినట్లు చెప్పారు. సబ్సిడీ రుణాలు, వివాహ ప్రోత్సాహకాలను కూడా గత ప్రభుత్వం అందజేసిందని తెలిపారు. 2024లో టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినవెంటనే ప్రతి దివ్యాంగుడికి ఉచితంగా సొంత ఇల్లు కట్టించడానికి అధినేత చంద్రబాబునాయుడు అంగీకరించారని తెలిపారు. దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా గోనుగుంట్ల కోటేశ్వరరావును ఘనంగా సత్కరించారు.



# అమలాపురంలో తెలుగుమహిళ మాటమంతీ

అమలాపురం (చైతన్యరథం), డిసెంబర్ 3: డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం రూరల్ రెడ్డిపల్లి గ్రామ 25వ వార్డులో తెలుగుమహిళ ఆధ్వర్యంలో మాటామంతీ కార్యక్రమం నిర్వహించారు. కుమ్మరి కాలువ గట్టు రోడ్లు పరిస్థితిపై మహిళలు ధ్వజమెత్తారు. మా రోడ్లు బాగుపడాలంటే మేము ఎవరితో చెప్పుకోవాలో చెప్పుకోవాలని వార్డు మహిళలు తెలుగు మహిళలను అడిగారు. ఇక్కడ విపరీతమైన దుర్గంధం భరించలేకుండా ఉందని, కాలువ పక్కన మా ఇళ్లన్నీ కూల్చివేసి 3 సంవత్సరాలయినా ఇప్పటికీ పరిష్కారం చూపలేదన్నారు. అద్దె ఇళ్లలో ఉంటున్నామని తెలిపారు. జగన్ పాదయాత్రలో ఒక్క రూపాయికే ఇళ్లు ఇస్తామని చెప్పి మొత్తానికి ఇళ్లే లేకుండా చేశారని వాపోయారు. నాసిరకమైన మద్యంతాగి తమ ఇళ్లలో పురుషులు ప్రాణాలు కోల్పోయారని, మేం బతకటమే కష్టంగా మారిందని



కొందరు మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు పెచ్చెట్టి విజయలక్ష్మి మాట్లాడుతూ మన చంద్రన్నకు సంక్షేమం,అబివృద్ధి రెండు కళ్లలాంటివన్నారు. ఒక పక్క సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే మరోపక్క రాష్ట్రాన్ని అబివృద్ధి పథంలో నడిపించారన్నారు. ఇప్పుడు ఒక పక్క నుంచి సంక్షేమ పథకాలు కోతకోస్తూ మరోపక్క నిలువు దోపిడీ చేస్తున్నారని తెలిపారు. మహిళలంతా ఈ విషయమై తమ ఆవేదనను వెల్లగక్కుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు మహిళా ప్రదాన కార్యదర్శి ఆధికారి జయ వెంకటలక్ష్మి, రాష్ట్ర మహిళా మీడియా కో ఆర్డినేటర్ మాకిరెడ్డి వి.ఎన్.ఎస్ పూర్ణిమ, అసెంబ్లీ మహిళా అధ్యక్షురాలు గెల్లా మీనాకుమారి, గెద్దాడ సత్యవాణి, పేరూరి విజయలక్ష్మి, బోడా సీత, వార్డు మహిళలు పాల్గొన్నారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/



## నమ్మించి మోసం చేయడంలో వైసీపీ నేతలు సిద్ధహస్తులు - ఎరిక్షన్ బాబు

యర్రగొండపాలెం (చైతన్యరథం) డిసెంబరు 03: జగన్ రెడ్డి మోసపూరిత హామీలకు ఏపీ ప్రజలు పూర్తిగా మోసపోయారని, గత ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయలేదని నమ్మించి మోసం చేయడంలో వైసీపీ నేతలు సిద్ధహస్తులని నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదేం ఖర్మ- మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా శనివారం ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం నియోజకవర్గం దోర్నాల మండలంలోని జమ్మిదోర్నాల, ఎస్సీ పాలెం, చిన్న దోర్నాల గ్రామాల్లో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఇంటింటికి తిరుగుతూ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా, నియోజకవర్గ, మండల, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌చార్జీలు తదితరులు పాల్గొన్నారు.

## పామర్రు నియోజకవర్గంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి



పామర్రు (చైతన్యరథం) డిసెంబరు 03: పామర్రు నియోజకవర్గం ఇంచార్జ్ వర్ల కుమార్ రాజా పెదపారుపూడి మండలం నాగాపురం శివారు సోమవరప్పాడు గ్రామంలో "ఇదేం ఖర్మ - మన రాష్ట్రానికి" నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రైతుల సమస్యల గురించి, అక్రమ ఇసుక విధానం గురించి, విద్యుత్ ఛార్జీలు పెంపు వంటి అనేక సమస్యలపై ప్రజలకు వివరించారు. వారి వద్ద ఈ ప్రభుత్వ పనితీరుపై సమాచారం సేకరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చలసాని రమేష్ , మండల కార్యదర్శి మసిముక్కు రాంబాబు, మాజీ ఎంపీపీ కాజా విజయలక్ష్మి, గామ పార్టీ అధ్యక్షులు నాగదేసి ప్రకాష్ , గ్రామ చిలుకూరి రమేష్, చిలుకూరి కరీముల్ల బాబు,సజ్జ శివయ్య, స్వామి, చక్రపాణి, గొల్రిపర్తి రవికుమార్, చెరుకూరి విజయకుమార్, సుంకర రమేష్, అభిమన్యుడు, లెనిన్, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# మద్యంలో మాదిరిగానే ఆక్వారంగంలోనూ కమిషన్లకోసం ప్లాన్!

### ఆక్వారైతులకు ఇదేం ఖర్మలో సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ధ్వజం



సర్వేపల్లి (చైతన్యరథం), డిసెంబర్ 3: జె-బ్రాండ్లతో మద్యం బాటిళ్లపై కమీషన్లు వసూలు చేసుకున్నట్లుగానే ఆక్వా రంగంలోనూ గుంజుకోవడానికి జగన్ రెడ్డి ప్లాన్ వేశారని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి దుయ్యబట్టారు. సర్వేపల్లి నియోజకవర్గం కోడూరు పంచాయతీ మహాలక్ష్మీపురంలో నిర్వహించిన ఆక్వా రైతులకు ఇదేం ఖర్మ కార్యక్రమంలో మాజీ మంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ... కొత్త ఆక్వా, సీడ్ యాక్టులు తెమ్మని జగన్మోహన్ రెడ్డిని ఎవరు అడిగారని ప్రశ్నించారు. టీడీపీ అధికారంలోకి వస్తే మళ్లీ ఆక్వా రంగానికి స్వర్ణ యుగమేనని అన్నారు. దేశంలో 65 శాతం రొయ్యల ఎగుమతి ఏపీ నుంచే జరుగుతోంది. దేశానికి విదేశీ మారకద్రవ్యాన్ని తీసుకొచ్చే ఆక్వా రంగాన్ని వైసీపీ ప్రభుత్వం నడ్డి విరిచేసిందని అన్నారు. మాట తప్పను...మడమ తిప్పను అని ప్రగల్భాలు పలికిన జగన్ రెడ్డి నేడు జోన్, నాన్ జోన్ పేరుతో ఆక్వా రైతుల కొంప ముంచేశారని తెలిపారు. ఆక్వా రంగం గురించి ఏ మాత్రం అవగాహన లేని మంత్రులు బొత్స, పెద్దిరెడ్డి, సీదిరి రొయ్యల రైతుల సమస్యలు తీరుస్తారా అని ప్రశ్నిస్తూ ధరలు తగ్గిపోయినప్పుడు మీరు రూ.4 వేల కోట్లతో పెడతామని చెప్పిన ధరల స్థిరీకరణ నిధి ఏమైంది..కిలోకు రూ.40 అదనంగా ఇచ్చి రొయ్యల రైతులను ఆదుకోలేరా అని ప్రభుత్వాన్ని నిలదీశారు. సర్వేపల్లిలో తోడేలు పాపాలకు అడ్డూ అదుపు లేకుండా పోతోంది. తోడేలు కేబినెట్ లో అడుగుపెట్టగానే మొదట వరి రైతులు మునిగిపోయారు..ఇప్పుడు ఆక్వా రైతులు కుదేలయ్యారని అన్నారు. ఆయన పాపాల్లో భాగస్వాములైన అధికారులు ఫలితం అనుభవించక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, నెల్లూరు పార్లమెంటు అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, పరిశీలకులు బివి శివరాం, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పెళ్లకూరు శ్రీనివాసులు రెడ్డి, కోవూరు నియోకవర్గ ఇన్ చార్జి పెళ్లకూరు దినేష్ రెడ్డి, బొమ్మి సురేంద్ర, రావూరు రాధాకృష్ణమ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## సైకో పాలన పోయి... సైకిల్ పాలన రావాలి : బోడె ప్రసాద్



పెనమలూరు (చైతన్యరథం) డిసెంబరు 03: 'ఇదేమి ఖర్మ ఈ రాష్ట్రానికి' అంటూ టీడీపీ చేపట్టిన కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన వచ్చింది. నాయకులు ఇంటింటికీ వెళ్తుండగా ప్రజలందరూ ముక్తకంఠంతో నాటి చంద్రబాబు పాలనను, అప్పుడు జరిగిన అభివృద్ధి పనులను గుర్తుచేసుకుంటున్నారని ఇది ఎంతో సంతోషిందగ్గ విషయమని నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ బోడె ప్రసాద్ వ్యాఖ్యానించారు. శనివారం ఉయ్యూరు అర్బన్ మండలం - 16వ వార్డు పరిధిలో ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. జగన్ రెడ్డి పాలనకు చరమ గీతం పాడేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, సైకో పాలన పోయి సైకిల్ పాలన కోసం ఎదురుచూస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అన్నపూర్ణగా పిలిచిన రాష్ట్రంలో రైతులు ఆత్మహత్యలు చేసుకోవడం బాధాకరం

### మాజీ మంత్రి పరిటాల సునీత



రాప్తాడు (చైతన్యరథం) డిసెంబరు 03: దేశానికి స్వాతంత్రం కోసం మహాత్మా గాంధీ జైలుకు వెళ్లారని.. ప్రజల ఆస్తులను దోచుకున్నవారిని మహాత్ముడుతో పోల్చడం 'ఇదేం ఖర్మ' అని మాజీ మంత్రి పరిటాల సునీత వ్యాఖ్యానించారు. శనివారం నియోజకవర్గంలోని గంగులకుంట గ్రామంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. రచ్చకట్టపై గ్రామస్థులతో సమేకమైన అనంతరం స్థానిక మండల నాయకులతో కలసి ఈ ప్రభుత్వ అసమర్థతను వారికి తెలియజేశారు. వైసీపీకి నమ్మి ఓటు వేయడం ద్వారా మూడున్నరేళ్లలో మూడు తరాల భవిష్యత్ నాశనమైందని ఆందోళన వ్యక్తం చేశారు. తాను అధికారంలోకి వస్తే గంటల వ్యవధిలో సమస్యలు పరిష్కరిస్తానని జగన్ మాటలు నీటి బుడగలయ్యాయన్నారు. అన్నపూర్ణగా పిలిచిన రాష్ట్రంలో రైతులు ఆత్మహత్యలు చేసుకోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు నెలనెలా జీతాలు సక్రమంగా అందడం లేదన్నారు. బాధిత వర్గాలుగా ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మిక, కర్షక వర్గాలు మిగులుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రజల్లో మార్పు రావాలన్నారు. మౌనంగా ఉంటే మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు పాల్గొన్నారు.



### పాలకొండలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి

పాలకొండ (చైతన్యరథం), డిసెంబర్ 3: పాలకొండ మండలం అంపిలి, గోపాలపురం గ్రామంలో నియోజక వర్గ ఇన్‌చార్జి నిమ్మక జయక్రిష్ణ ఆధ్వర్యాన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కర్నేన అప్పలనాయుడు, మండల అధ్యక్షులు గండి రామినాయుడు, సర్పంచ్ -సిరిపురపు జగదీష్, గ్రామ కమిటీ అధ్యక్షులు వాకముడి కురిమి నాయుడు, మాజీ సర్పంచ్ గోవింద రావు, జాడ శ్రీధర్, కోట సంగం నాయుడు, కోడి శ్రీహరి, కనుముల స్వామినాయుడు, వాకముడి వెంకటేష్, రౌతు సోంబాబు, రఘునాథరావు, జీలకర్ర మోహన్, మజ్జి పురుషోత్తం, మీసాల శ్రీనివాస రావు, బొప్పాడ అప్పన్నదొర, శంకర్, మంకు భాస్కర్రావు, కిమిడి బంగారు నాయుడు, అనిల్, విస్సు, గణేష్, సింహాచలం పాల్గొన్నారు.

### నసీర్ అహమ్మద్ ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి



గుంటూరు (చైతన్యరథం), డిసెంబర్ 3: గుంటూరు తూర్పు నియోజక వర్గం 7వడివిజన్ పరిధిలోని నాజ్ సెంటర్ ఆంజనేయస్వామి గుడి వద్ద నియోజకవర్గ ఇన్‌చార్జి నసీర్ అహమ్మద్ ఆధ్వర్యాన 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి వైసీపీ ప్రభుత్వం తీరుపై ప్రశ్నావళి ద్వారా సమాధానాలు రాబట్టారు. గత మూడున్నర సంవత్సరాలుగా నరకం అనుభవిస్తున్నామని, ఒక ఛాన్స్ పేరుతో మోసగించారని ప్రజలు వాపోయారు.

### రణస్థలంలో "ఇదేం ఖర్మ మనరాష్ట్రానికి" పోస్టర్ ఆవిష్కరణ



ఎచ్చెర్ల (చైతన్యరథం), డిసెంబర్ 3: రణస్థలం మండలం మరువాడ గ్రామంలో "ఇదేం ఖర్మ మనరాష్ట్రానికి" గోడ పత్రికను టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి కిమిడి కళావెంకట్రావు ఆవిష్కరించారు. ఎస్‌జిఆర్ పురంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఒక్క చాన్స్ పేరుతో జగన్ రెడ్డికి అధికారం ఇచ్చిన పాపానికి ప్రజలు నరకం చూస్తున్నారని అన్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ఈ ప్రభుత్వాన్ని సాగనంపేందుకు జనం సిద్ధంగా ఉన్నారని కళావెంకట్రావు పేర్కొన్నారు.

బలహీనవర్గాల సంక్షేమాన్ని విస్మరించిన జగన్‌రెడ్డి

# ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి

మాజీమంత్రి కాల్వ శ్రీనివాసులు ధ్వజం



రాయదుర్గం (చైతన్యరథం), డిసెంబర్ 3: ఒక్క ఛాన్స్ పేరుతో గద్దెనెక్కిన జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర భవిష్యత్తును, బలహీన వర్గాల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించాడని మాజీ మంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు విమర్శించారు. శనివారం సాయంత్రం ఆయన కనేకల్లు మండలంలోని మాల్యం గ్రామంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులతో కలిసి నిర్వహించారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన రచ్చబండ సమావేశంలో మాట్లాడుతూ ఒక్క అవకాశం పేరుతో జగన్మోహన్‌రెడ్డికి ఓటు వేసి దారుణంగా మోసపోయామని ప్రజలు ఆవేదన చెందుతున్నారన్నారు. వైసీపీ ప్రభుత్వం నిత్యావసర వస్తువుల ధరలను విపరీతంగా పెంచి ఏమి కొనలేని, తినలేని దుస్థితికి పేదలను తీసుకొచ్చిందన్నారు. మూడున్నరేళ్ల పాలనాకాలంలో గ్రామాల్లో ఎటువంటి అభివృద్ధి జరగలేదని ప్రజలు కాలవతో విన్నవించారు. తెలుగుదేశం ప్రభుత్వంలో నారా చంద్రబాబు నాయుడు పల్లెల్లో సిసి రోడ్లు, ఎల్.ఈ.డి లైట్లతో ప్రగతి వెలుగులు నింపారని ప్రజలు చెప్తున్నారన్నారు. రెండు వందల పింఛను, రెండు వేలు చేసిన నాయకుడు చంద్రబాబు అని పలువురు మహిళలు కాలవతో సంతోషం వ్యక్తం చేశారు. గ్రామాల్లో ఇళ్లు లేని అర్హులైన వాళ్లందరికీ రు.1.50 లక్షల సబ్సిడీ ఇచ్చి ఇళ్లు కట్టించిన ఘనత చంద్రబాబుకే దక్కుతోందన్నారు. పేదలు దారిద్ర్యరేఖ దిగువన ఉండకూడదని, రాష్ట్రంలో పేదరికం లేని సమాజం ఆవిష్కృతం కావాలని చంద్రబాబు నాయుడు నిరంతరం తపనతో శ్రమించారన్నారు. జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయినప్పటికీ నుండి వైసిపి నాయకులు అడ్డగోలుగా దోచుకోవడం, పెద్ద ఎత్తున సహజ వనరుల్ని కొల్లగొడుతున్నారన్నారు. మూడున్నరేళ్ల జగన్ పాలనలో విసిగిపోయిన మహిళలు పెద్ద ఎత్తున 'ఇదేం ఖర్మ ఈ రాష్ట్రానికి " కార్యక్రమంలో తమకు నీరాజనాలు పలుకుతున్నారన్నారు. రాష్ట్రంలో సైకో పాలనను దింపేసి, సైకిల్ పాలనను తీసుకొస్తామని ప్రజలు, మహిళలు ముక్తకంఠంతో తెలుగుదేశం పార్టీని ఆదరిస్తున్నారన్నారు. జగన్మోహన్‌రెడ్డి ఫ్యాన్ ను ముక్కలు చేసి బంగాళాఖాతంలో విసరడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని, అలాగే ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డిని ఇంటికి సాగనం పడానికి మరింత ఆత్రంగా ఉన్నారని కాలవ శ్రీనివాసులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు లాలెప్ప, హనుమంత రెడ్డి, ఆనంద్ రాజు, అశోక్ గౌడ్, రైస్ మిల్ చంద్ర, కలేకుర్తి సుదర్శన్, ట%శీ%కశాల హనుమంతు, బుజ్జి రెడ్డి, శేషాప్ప, పాటిల్ యువరాజు, ప్రభాకర్, పరభన గౌడ్, జవసేలా రెడ్డి, జలందర్ రెడ్డి, నవీన్, ముజ్జు, నాగరాజు, మహేష్, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం మాటున

# జగన్మోసాన్ని ప్రజలు గ్రహించాలి!

తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు కొల్లు రవీంద్ర



మచిలీపట్నం (చైతన్యరథం), డిసెంబర్ 3: సంక్షేమం ముసుగులో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేస్తున్న మోసాన్ని రాష్ట్రప్రజలంతా గమనించాలని టిడిపి బిసి సెల్ అధ్యక్షుడు, మాజీమంత్రి కొల్లు రవీంద్ర తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శనివారం మచిలీపట్నం నగర కార్పోరేషన్ 31 వ డివిజన్ శారదా నగర్ లో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. కొల్లు రవీంద్ర పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలసి ఇంటింటికివెళ్లి గత మూడున్నర ఏళ్లుగా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రశ్నావళి ద్వారా ప్రజల నుండి సమాధానాలు రాబట్టారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మీడియాతో మాట్లాడుతూ... ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం ద్వారా రాష్ట్ర ప్రజలు పడుతున్న కష్టాలు దేశవ్యాప్తంగా తీసుకువెళ్లబోతున్నామని చెప్పారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అరాచక పాలన అంతం కావాలంటే ప్రజల్లో చైతన్యం, తిరుగుబాటు రావాలని అన్నారు. ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన ఈ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, వైసీపీ పాలకులు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడుపుతారని అనుకుంటే, అందుకు భిన్నంగా ఈ మూడున్నర ఏళ్లలో లక్షల కోట్ల అప్పుల ఊబిలోకి ఈ రాష్ట్రాన్ని నెట్టేశారు అన్నారు. అధికార పార్టీ నాయకులు చేస్తున్న పనులకు ఏ ఒక్క కుటుంబంలోనైనా సంతోషం ఉందా అని కొల్లు రవీంద్ర ప్రశ్నించారు. కరెంట్, ఆర్టీసీ చార్జీలు, ఇంటి పన్ను పెంపు, పెట్రోల్, డీజిల్ ధరలు అధిక, రేట్లు, చెత్త పై పన్ను, రోజురోజుకీ నిత్యవసర సరుకుల ధరలు పెంపు, ఆస్తి పన్నుల పెంపు అంటూ అన్ని పన్నులు వసూలు చేస్తూ నేటి పాలకులు తమను నిలువు దోపిడీ చేస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా గుంతలమైన రోడ్లు దర్శనమిస్తున్నాయని తెలిపారు. ఇసుక, మద్యం మాఫియా, ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు, దౌర్జన్యాలు దుర్మార్గమైన దాడులు లాంటి చట్ట వ్యతిరేక చర్యలతో రాష్ట్రం అతలాకుతలమవుతోందని తెలిపారు. రాజ్యాంగ వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్న ఈ దుష్ట ప్రభుత్వాన్ని ప్రజా కోర్టులో నిలబెట్టి సరైన బుద్ధి చెప్పడం ఖాయమని అన్నారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో వైసీపీ పాలకులను తరిమి కొట్టడం ఖాయమని కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.